నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 31 మే 2023

తడిసిన మక్కలను ప్రభుత్వమే కొనాలి : గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల



అకాల వర్షాలు, వడగళ్ల వానలతో మొక్కలు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తడిసిన మక్కలను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కేంద్రాన్ని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తడిచిన మక్కలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఐకేపీ సెంటర్‌లో మక్కలు మొత్తం తడిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వడగళ్ల వాన వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులు ప్రభుత్వ విధాల ఆదుకోవాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి జిల్లా నాయకులు మధువంశీకష్ణ రాజకొమురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-రేగొండ

ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతంతో దక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని తిరుమల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కూతురు చంద్రారెడ్డి దుక్కిటెద్దులు మంగళవారం తన చేనులో మేతకు వెళ్లగా రాత్రి కురిసిన గాలి వానలకు విద్యుత్ త్రీ ఫేస్ వైర్లు తెగి పడ్డాయి. ఎవరు గమనించకపోవడంతో ఎద్దు మేతకు అటువైపు వెళ్లి కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే మతి చెందింది. వెంటనే సర్పంచ్ కు సమాచారం ఇవ్వగా విద్యుత్ అధికారులతో మాట్లాడి తెగిపడ్డ వైర్లకు కరెంటు సప్లై ని నిలిపివేసారు. సుమారు రూ.50,000 విలువైన ఎద్దు మృతి చెందడంతో రైతు చంద్రారెడ్డికి తగిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వం విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

అకాల వర్షాలతో ఆగమాగం



తడిసిన ధాన్యం రాశులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో కురిసిన వర్షాలకు కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో కల్లాల్లో వున్న ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా కలత చెందారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కల్లాల్లో వున్న ధాన్యం రాశులు అకాల వర్షాలకు కొట్టుకుపోవడం రైతులను కలవరపరిచింది. వరంగల్ జిల్లాలో సగటున 27.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నెక్కొండ మండలంలో అత్యధికంగా 6.6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. మరో నాలుగురోజుల పాటు వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంగళవారం వేకువజామున ఈదురు గాలులు, అకాల వర్షాలతో అపార నష్టం సంబవించింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిల్లులకు తరలించాల్సిన ధాన్యం రాశులు అకాల వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో ఈ అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయి. ఐకెపి, పిఎసిఎస్ కేంద్రాల్లో కాంటాల కోసం వుంచిన ధాన్యం, మిల్లులకు తరలించాల్సిన ధాన్యం రాశులు అకాల వర్షాలకు కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వరంగల్ జిల్లాలో నర్సంపేట రెవెన్యూ డివిజన్‌లో అకాల వర్షాలు మరోమారు ధాన్యం రైతులకు అపార నష్టం కలిగించాయి. భూపాలపల్లి జిల్లాలో మల్హర్ మండలం, గణపురం, ములుగు జిల్లాలో వెంకటాపూర్, ములుగు, గోవిందరావుపేట, ఏటూర్‌నాగారం, మంగపేట, మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్, గార్ల, బయ్యారం, కేసముద్రం, నెల్లికుదురు మండలాల్లో అకాల వర్షాలు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి.

నిలిచిన రాకపోకలు

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని బొల్లెపల్లి-రాజనపల్లి గ్రామాల మధ్య ఈదురుగాలులకు చెట్టు రహదారికి అడ్డంగా పడడంతో రాకపోకలు స్తంభించాయి. వెంటనే అధికారులు అప్రమత్తమై రహదారిపై అడ్డంగా పడ్డ చెట్టును తొలగించి రవాణా సౌకర్యాలను పునరుద్ధరించారు.

రైతుల ఆందోళన

భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోవడంతో రైతులు పరకాల-ములుగు ప్రధాన రహదారిపై ఆందోళనకు దిగారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే కల్లాలకు తీసుకువచ్చి 15-20 రోజులైన ధాన్యాన్ని కాంటాలు వేసి మిల్లులకు తరలించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం కొట్టుకుపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన చెందారు.

వరంగల్‌లో అకాల వర్షాలు

వరంగల్ జిల్లాలో అత్యధికంగా నెక్కొండ మండలంలో 6.6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంద. మోస్తారు వర్షాలు గీసుగొండలో 1.6, దుగ్గొండిలో 4.7, నర్సంపేటలో 1.6, ఖానాపూర్‌లో 2.3, సంగెంలో 4.4, వర్ధన్నపేటలో 1.6, పర్వతగిరిలో 3.2, ఖిలా వరంగల్‌లో 3.3, వరంగల్‌లో 2 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. తేలికపాటి వర్షాలు నల్లబెల్లిలో 1.5 సెంటిమీటర్లు, చెన్నారావుపేటలో 9.2 మిల్లీమీటర్లు, రాయపర్తిలో 1.5 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.

కల్లాల్లో కన్నీళ్లు..

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకాల వర్షాలతో ధాన్యం సంచులు పూర్తిగా తడిసిపోవడంతో రైతులు కన్నీళ్లపర్యంతమయ్యారు. చేసిన కష్టమంతా కళ్లముందే నీటిపాలు కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.





రైతులను మోసగిస్తున్న మిల్లర్లు

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రైతులు ప్రకతి వైపరీత్యాలను తట్టుకొని ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం 1010 ఏ గ్రేడ్ రకాన్ని కామన్ గ్రేడ్‌గా పరిగణించి మిల్లర్లు రైతుల్ని మోసం చేస్తున్నారని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సోమలగడ్డ క్రాస్ వద్ద 163 వ జాతీయ రహదారిపై తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు న్యాయం చేయాలంటూ రాస్తారోకో నిర్వహించారు. గోవిందరావుపేట మండలంలో వెయ్యి పది రకం పెద్ద ఎత్తున రైతులు పండించాలని చెప్పి, మిల్లర్లు కింటాకు రెండు మూడు కిలోల చొప్పున ధాన్యం తరుగు కటింగ్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అధికారులు పై విషయం తెలిసినా పట్టనట్టు వ్యవరిస్తున్నారని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు ఈ విధంగానే రాయమని పేర్కొన్నారని సెంటర్ నిర్వాహకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ నెల రోజులైనా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని అన్నారు. తిరిగి ఖరీఫ్ సీజన్‌లో పెట్టుబడులకు ఇబ్బంది అవుతుందన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. 1010 ఏ-గ్రేడ్‌గా లెక్కించి ఇప్పటివరకు రైతుల పంపిన ధాన్యం మొత్తం లెక్కలు వేసి మిల్లర్లు చెల్లించాలని అన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి, ఖ్యాతం సూర్యనారాయణ, కడారి నాగరాజు, పి నరహరి, గాదే శ్రీశైలం, గుండు లెనిన్, మహేందర్, సమ్మక్క, నరసయ్య, గొంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షం... తీరని నష్టం...

నవతెలంగాణ-మల్హర్‌రావు /గణపురం/కాటారం

అకాల వర్షాలు రైతులతో చెలగాటం ఆడుతున్నాయి. కోత కొచ్చిన పంటలను చేతికందకుండా చేస్తున్నాయి. పొద్దంతా వాతావరణం మామూలుగానే ఉంటూ రాత్రి అయ్యే భారీ వడగండ్ల వాన కురుస్తోంది. సోమవారం అర్ధరాత్రి అకాల వర్షంతో మండలంలోని కొయ్యూర్, రుద్రారం,కొండంపేట,ఎడ్లపల్లి, తాడిచెర్ల, మల్లారం, పెద్దతూండ్ల గ్రామాల్లో వరి, మామిడి,మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి పోసిన ధాన్యం కుప్పలు, అరబోసిన మిర్చి తడిసి ముద్దయ్యాయి. పొలాల్లో కోతకు వచ్చిన వరి గింజలు రాలడమే కాక పొలాలు నెలవాలాయి. మామిడి కాయలు రాలాయి. వరద తాకిడికి మిర్చి, వరి ధాన్యం కొట్టుకపోయాయి గాలి బీభత్సంతో ఇంటి గోడలు కూలిపోయి, రేకుల ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి. రోడ్డుకు అడ్డంగా వక్షాలు విరిగి రాకపోకలు నిలిచిపోయాయి. కరెంట్ స్తంభాలు నెలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సరిగ్గా రెండు వారాల క్రితం ఇలాగే భారీ గాలివాన కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ దెబ్బ నుంచి కొలుకోకముందే మళ్ళీ గాలివాన బీభత్సం సష్టించడతో మూలిగే నక్కపై తాటిపండు పడినట్లుగా తయారైంది రైతుల పరిస్థితి. ఎక్కువగా పెద్దతూండ్ల, అడ్వాలపల్లి, గాదంపల్లి గ్రామాల్లో మిర్చి,వరి ధాన్యం పంటలు చేతికొచ్చే సమయంలో తడిసి వరదల్లో కొట్టుకపోవడంతో రైతులు కన్నీరుమున్నీరైయ్యారు. ఆర్థికంగా పంటలు నష్టపోయిన రైతులను, ఇంటి పైకప్పులు ధ్వంసమై నష్టపోయిన ఇంటి బాధితులను ప్రభుత్వం సంబంధించిన అధికారులతో సర్వేలు నిర్వహించి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

గణపురం మండలంలో సోమవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మండలంలో దాదాపు 15 నుండి 20 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కాంటాలు పెట్టినప్పటికీ లారీలు రాకపోవడంతో ధాన్యం భారీగా నిల్వలు ఉండిపోయాయి. దీంతో గాలి దుమారంతో భారీ వర్షం కురిడంతో రైతులు ధాన్యం మీద కవర్లు కప్పేందుకు పరుగులు తీశారు. అయినప్పటికీ ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల వద్ద నీరు నిలిచి ఉండడంతో ధాన్యం మొత్తం నీళ్లలో తేలి ఉన్నాయి. ధాన్యం కాంటాలు అయినప్పటికీ లారీలు రాకపోవడంతో తమ ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు బోరుమంటున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. మిల్లర్లు ఆ ధాన్యాన్ని తరలించకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద భారీ నిల్వలు ఉన్నట్లు రైతులు చెప్తున్నారు. ధాన్యం కాంటా అయిన తర్వాత తమ బాధ్యత లేనప్పటికీ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ధాన్యం మిల్లులోకి పోయే వరకు రైతులదే బాధ్యతని చెపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంగళవారం ఉదయం కురిసిన కాల వర్షంతో కాటారం మండలంలోని కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక టార్పిలిన్ కవర్, చదును చేయబడ్డ భూమి లేక అరిగోస పడుతున్నారు. అన్నదాతలు మిల్లర్ల సమస్య, కొనుగోలు కేంద్రాలు నత్తనడక తూకం లాంటి సమస్యలతో కల్లాల్లో పోసిన ధాన్యం తూకం వేయక రైతులు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తడిసిన ధాన్యాన్ని ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-గణపురం

అకాల వర్షాలు, వడగళ్ల వానలతో తడిసిన వరి ధాన్యాన్ని మొత్తం ఒక గింజా తరుగు లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ములుగు ప్రధాన రహదారిపై రైతులు తడిచిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగు గంటల పాటు ధర్నా చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే కిలోమీటర్ వరకు నిలిచి పోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి భూపాలపల్లి నియోజకవర్గం లోని అన్ని కొనుగోలు సెంటర్ లలో ఉన్న వరి ధాన్యం మొత్తం తడిసిందని అన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైస్‌మిల్లర్లు, సివిల్ సప్లై డిఎం, డిఎస్ఓ లు కుమ్మకై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యాన్ని తూకం వేసేటప్పుడు 2, 5, 10 కిలోల వరకు అదనంగా కోతలు పెడుతున్నారన్నారు. తూకం వేసిన వెంటనే రశీదులు ఇవ్వడం లేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాకపోవడం వల్ల కాంటా పెట్టిన ధాన్యం నిలువ ఉందన్నారు. కాగా కలెక్టర్ వచ్చేవరకు ధర్నాను విరమించమని రైతులు భీష్మించి కూర్చున్నారు. ఎస్ఐ అభినవ్ సంఘటన స్థలానికి చేరుకొని నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. డిఎస్ఓ తాసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని నాలుగు రోజుల్లో ధాన్యాన్ని తరలిస్తామని హామీనివ్వడంతో ధర్నా విరమించారు. వైస్ ఎంపీపీ అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దూడపాక శంకర్, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, నాయకులు భువన సుందర్, బీజేపీ మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య, మంద మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఐక్య పోరాటాల వారధి సీఐటీయూ



రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు

ఘనంగా సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-జనగామ

దేశంలో కార్మికులు ,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాల దిక్సూచి సిఐటియు అని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు అన్నారు. మంగళవారం సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జనగామ జిల్లా కార్యాలయంలో సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సీఐటీయూ జనగామ పట్టణ కన్వీనర్ సుంచు విజేందర్ అధ్యక్షత వహిచగా ముఖ్యఅతిథిగా రాములు పాల్గొని మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం నుండి నేటి వరకు దేశంలో కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గాన్ని సంఘటిత పరచడం కోసం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమించి అనేక సమస్యలను సాధించిన ఘనత సిఐటియుది అన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడ్ లుగా మారుస్తూ కార్మికులను యజమాన్యాలకు కట్టు బానిసల్లాగా మార్చే కుట్ర బిజెపి చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను మొత్తం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. అలాగే పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాల నుంచి 73 షెడ్యూల్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికుల జీతాలు పెంపుదల చేయకుండా జీవోలను అభయన్స్ లొ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు ఏర్పడిన నాటినుండి దేశవ్యాప్తంగా 21సార్లు సార్వత్రిక సమ్మెలు చేసి కార్మికుల చట్టాలను సాధించడంలో ఛాంపియన్గా నిలబడిందని వారన్నారు. సీఐటీయు ఆవిర్భావ స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎండబెట్టడం కోసం కార్మికులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జోగు ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల వెంకటేష్, సీఐటీయూ పట్టణ కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, గంగరబోయిన మల్లేష్, రాజ్ కల్లెపు కుమార్, పల్లెర్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



ఐక్య పోరాటాలకు సీఐటీయూ దిక్సూచి

బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-కాజీపేట

దేశంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ఐక్య పోరాటాలకు సీఐటీయూ దిక్సూచి అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి అన్నారు. సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాజీపేట కార్మికుల అడ్డాలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బొట్ల చక్రపాణి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేడు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మారుస్తూ కార్మికులను యజమాన్యాలకు కట్టు బానిసల్లాగా మార్చే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఫలితంగా వారు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ చలికి వణుకుతూ అనేక ఇబ్బందులు పడుతూ అడ్డ మీద కూలీలుగా బతుకుతున్నారన్నారు. 53వ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో ఉద్యోగ ,కార్మికుల సమస్యల పరిష్కారం, బిజెపి విధానాలను ఓడించడం కోరకు కార్మికులంతా కషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల నాయకులు తొట్టె మల్లేశం, ఓరుగంటి సాంబయ్య, గడ్డం అశోక్, సిఐటియు నాయకులు గద్దల బద్రి, అక్కపాక శ్రీనివాస్, జేరుపోతుల కుమారస్వామి, శంకర్, సుగుణ, ఉమా, కష్ణ, రాజు,సురేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి పోరాటాలు : చెన్నూరు రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఐఈయూ పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు రమేష్ అన్నారు. మంగళవారం సిఐటియు ఆవిర్భావాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్ కాలనీ, శ్రామిక భవనంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కాంపేటి రాజయ్య అధ్యక్షత వహించగా రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. మే 30 1970లో సీఐటీయూ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు సీఐటీయూ అనుబంధ రంగాల కార్మికుల ఉద్యోగుల సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, యజమాన్యాలతోటి కార్మికులకు రావలసిన హక్కుల కోసం కనీస వేతనాల కోసం పర్మినెంట్ కోసం పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్ల సమస్యల కోసం సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి, సింగరేణి ఎంప్లాయిస్ కోసం సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏ యూనియన్ చేయని పోరాటాలు సీఐటీయూ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బందు సాయిలు, జిల్లా కోశాధికారి మెట్టుకొండ లక్ష్మి , బంధు క్రాంతి, ఆకుదారి రమేష్, ట్రాన్స్పోర్ట్ నాయకులు వెంకటేష్ ,బిల్డింగ్ నాయకులు రవి, లక్ష్మి శేఖర్, రాజన్న, రమేష్, కిరణ్, సంపత్ పాల్గొన్నారు.



ఐక్య కార్మికోద్యమాల సారథి సీఐటీయూ : కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణకు జరిగే ఐక్య కార్మికోద్యమాల సారధి సీఐటీయూ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఉపేందర్ మాట్లాడుతూ పాలకవర్గాల ప్రైవేటీకరణ, మతోన్మాద కుట్రలపై కార్మికులను చైతన్య పర్చేందుకు సీఐటీయూ కషి చేస్తుందని తెలిపారు. కార్మిక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాలు, ఇతర సమస్యలపై ఉద్యమిస్తున్న కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. లేదంటే కార్మికుల ఆగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు నాయకులు వాసం దుర్గారావు, గట్టయ్య, యాకయ్య, వెంకన్న, కాంతి, నాగమ్మ, రవి, వెంకటనారాయణ, సారయ్య పాల్గొన్నారు

కార్మిక హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ : రత్నం రాజేందర్

నవతెలంగాణ - ములుగు

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది సీఐటీయూ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ కార్యాలయం ముందు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ సిఐటియూ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసే సంఘం సీఐటీయూ అన్నారు. ఎనిమిది గంటల పని దినాల కోసం విరోచితమైన పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి హక్కులను సాధించుకున్నారని అన్నారు. కనీసవేతనాలు అమలు చేయాలని అనేక ఉద్యమాలు సీఐటీయూ చేపట్టిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం 9 సంవత్సరాల అధికార కాలంలో సరళీకత ఆర్థిక విధానాలు ముందుకు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే విధంగా కుట్ర పన్నుతోందన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను



తీసుకొచ్చి కార్మిక ఐక్యతను పక్కదారి పట్టిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అభివద్ధి కుంటుపడిందన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా హక్కులను కాపాడు కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్, ఆర్ నీలాదేవి, డీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, బ్రహ్మచారి, జన్ను సాంబయ్య,సామర్ల రాజు సునీల్, తదితరులు పాల్గొన్నారు.

నీళ్లూ.. లేక.. పర్యాటకులూ... లేక..

వెలవెలబోతున్న లక్నవరం పర్యాటక కేంద్రం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రస్తుతం లక్నవరం పర్యాటక కేంద్రం నీళ్ల లేక, పర్యాటకులు లేక వెలవెలబోయి బోసిగా కనిపిస్తోంది. పంటలు పండక నిలువ ఉన్న నీటిని చేపలు పట్టే కాంట్రాక్టర్ తన కాంట్రాక్టు గడువు ముగుస్తుందని చేపలు పట్టేందుకు ఉన్న నీటిని దయ్యాలవాగుకు విడుదల చేయడం జరిగింది. నిరంతరం పర్యాటకులతో కిటకిటలాడే ఈ పర్యాటక కేంద్రం ఇప్పుడు పర్యాటకులు లేక బోసి పోతోంది. కొద్దిగొప్పగా వచ్చిన పర్యాటకులు ఆ వేలాడే వంతెన పై అటు ఇటు తిరుగుతూ ఫోటోలు దిగుతూ వెళ్ళిపోతున్నారు. మరికొందరు నీరు ఎండిన మైదానంపై క్రికెట్ ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారు. పర్యాటక కేంద్రానికి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చే బోట్ షికార్ నిలిచిపోయింది. నిండుకుండలా ఉండాల్సిన లక్నవరం చెరువు ఎండిపోయి కనబడడం చూడలేకపోతున్నామని పర్యాటకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పాపం ఎవరిదంటే కచ్చితంగా పాలకులు, అధికారులదేనని రైతులు, పర్యాటకులు పేర్కొంటున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన లక్నవరంను నిరంతరం గోదావరి జలాలతో నింపి రిజర్వాయర్‌గా మార్చి నిరంతరం పర్యాటకులతో కిలకిలలాడే విధంగా రైతులకు ప్రతి సంవత్సరం రెండు పంటలు పుష్కలంగా పండే విధంగా చేస్తామని అధికార పార్టీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప కార్యరూపం దాల్చని పరిస్థితి నెలకొంది. ఉన్న అధికారులు కూడా ఎక్కడో వరంగల్‌లో ఉండి పరిపాలన చేయడం వల్ల నీటిని పొదుపు చేయలేక పోతున్నారని రైతులు చెబుతున్నారు. 13వ శతాబ్దంలో కాకతీయులు నిర్మించిన ఈ లక్నవరం చెరువు నాటి టెక్నాలజీ ముందు నేడు ఇంజనీర్లు అక్కరకు రాకుండా పోతున్నారు. ప్రతి సంవత్సరం లీకేజీల రూపంలో నీరు వధా అవుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. కాలువల మరమ్మతులకు చెరువు లీకేజీలకు అప్పుడప్పుడు కేటాయించిన నిధులు గుత్తేదారులకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు జేబు సంస్థగా మారి వారి ఆర్థిక అభివద్ధికి తోడ్పడుతుంది తప్ప చెరువుకు రైతాంగానికి పర్యాటకులకు ఒరిగింది ఏమీ లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వందల సంవత్సరాల నుంచి పేరుకుపోయిన పూడికను తీయించడంతోపాటు గోదావరి జలాలను చెరువులోకి మళ్లించి నిరంతర జలాశయంగా మార్చాలని రైతులు కోరుతున్నారు. లక్నవరం ప్రధాన కాలువలైన 3 కాలువలకు ఖరీఫ్ రబీ పంటలను రైతులు సాగు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు వేడుకుంటున్నారు.



మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా గట్టమ్మ తల్లి దేవాలయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య ఐటీడీఏ పీవో అంకిత్ ,ఎస్పీ గౌస్ అలం, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మండలంలోని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాలేశ్వరం వైద్యురాలు డాక్టర్ సుస్మిత పేర్కొన్నారు. మండలంలోని కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలను పరీక్షించి రక్తనమునమూనాలు సేకరించే కార్యక్రమం చేపట్టారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని టీ హబ్ పరీక్ష కేంద్రానికి నమూనాలు పంపించడం జరుగుతుందని అన్నారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలున్న 35 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించామని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 56 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈఓ స్వామి హెల్త్ అసిస్టెంట్ రాజా రమణయ్య, ల్యాబ్ టెక్నీషియన్, ఎఎన్ఎం, ఆశల తోపాటు మహిళలు పాల్గొన్నారు.

జిల్లాలో దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ - ములుగు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత జిల్లాలో అన్ని రంగాల్లో జరిగిన ప్రగతి చాటేలా జిల్లాలో పండగ వాతావరణంలో ఘనంగా దశాబ్ది వేడుకలు నిర్వహించాలని రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, ఇరిగేషన్ సిఈ విజయభాస్కరరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్‌తో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి మాట్లాడుతూ జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా దశాబ్ది వేడుకలను నిర్వహించాలని అన్నారు. 9 సంవత్సరాల పాలన ముగిసే నాటికి అన్ని రంగాల్లో సమూల మార్పులు సాధించామని అన్నారు. నీటిపారుదల రంగం, వైద్య రంగం అభివద్ధి చేశామని అన్నారు. గ్రామీణాభివద్ధిలో అద్భుతమైన ప్రగతి సాధించామని అన్నారు. గ్రామీణ అభివద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో ములుగు జిల్లాకు మూడు కోట్ల నగదు బహుమతి పొంది నందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పోడు రైతుల కల నెరవేరే సమయం ఆసన్నమైనదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలని ఇస్తానన్నారు. 800ఏండ్ల చరిత్ర ఉన్న రామప్ప సరస్సు రిజర్వాయర్‌గా మారిందని అన్నారు. మేడారం జాతరకు 100 కోట్లు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. జిల్లాలో 300 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ములుగు మొదటి స్థానంలో నిలిచినందుకు జిల్లా విద్యాశాఖను ప్రశంసించారు. మంత్రి హరీష్‌రావు చొరవతో జిల్లాలో 52 కోట్లతో మెడికల్ కాలేజీ ఏర్పాటు కాబోతున్నవని తెలిపారు. రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఎంపిడిఒ, తహసిల్దార్, ఎంపి.ఓ, ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలలబ్ధిదారుల వివరాల నివేదిక తయారు చేయాలన్నారు. సంక్షేమ సంబురాల సందర్భంగా గొర్రెల పంపిణీ రెండవ విడత ప్రారంభిస్తామన్నారు. రైతు దినోత్సవం, సాగునీటి దినోత్సవం, సంక్షేమ దినోత్సవం, పల్లె ప్రగతిలో భాగంగా నాడు - నేడు పరిస్థితుల ఫోటోలు, ఫ్లెక్సీలు ప్రదర్శించాలని అన్నారు. అనంతరం రోజుల వారిగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. జడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమదేవి, పాయం రమణ , తల్లాడ పుష్పలత, కోఆప్షన్ రియాజ్ మిర్జా, వలియాబి, ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డీఆర్డీఓ నాగ పద్మజ, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, సిపిఓ ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గౌస్ హైదర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్, డీఈఓ పానిని, డిపిఓ వెంకయ్య, బిడబ్ల్యూఓ ప్రేమలత, తహసిల్దార్లు ఎం సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, మంజుల, నాగరాజు, ఎంపీడీవో ఇక్బాల్ పాల్గొన్నారు.

పనులను మంత్రి పరిశీలన

జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం (కలెక్టరేట్ కాంప్లెక్స్) స్థలాన్ని, నిర్మాణ పనులను రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఐటీడీఏ పీవో అంకిత్ ,ఎస్పీ గౌస్ అలం లతో కలసి మంగళవారం పరిశీలించారు. అనంతరం భవన నిర్మాణ స్థలం మ్యాప్‌ను పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమై కాంప్లెక్స్ నిర్మాణ ప్రత్యేకతలను తెలుసుకున్నారు. గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, ఆర్అండ్బి డిఈ, రఘువీర్, ములుగు తహసిల్దార్ సత్యనారాయణ స్వామి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి

పండుగ వాతావరణంలో ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం ఇల్లందు క్లబ్‌హౌస్ లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ప్రగతిని నలుదిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలుపై ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయన్నాడు. ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పంటను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద లబ్ది చేకూరిన లబ్దిదారుల వివరాలు గ్రామాల వారిగా నివేదిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సంక్షేమ సంబురాలు సందర్భంగా గొర్రెల పంపిణీ రెండవ విడత, అవకాశం ఉన్న చోట భూ పట్టాల పంపిణీ , ప్రారంభిస్తామని అన్నారు. పట్టణ ప్రగతి రోజున సఫాయి కార్మికులకు సన్మానం నిర్వహించాలని, మున్సిపాల్టీలలో సఫాయిన్న సలామన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు చేసిన మేలు, వారికి కల్గిన లబ్ది వివరాలు గ్రామాల వారిగా ఫ్లెక్సీలు, పోస్టర్లు రైతు వేదికలతో పాటు గ్రామాల్లో ముఖ్య ప్రదేశాలో ప్రదర్శించాలని అన్నారు. ఓడిఎఫ్ం వల్ల తగ్గిన వ్యాధులు వివరాలతో నివేదిక ఉండాలని అన్నారు. ప్రగతికి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీహర్షిని ఎస్పీ సురేందర్ రెడ్డి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ టిఎస్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ డీఎఫ్ లావణ్య మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట్రాణి సిద్దు, వైస్ చైర్పర్సన్ ఎంపీపీలు, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



జూన్ 2 నుండి 22 వరకు 'దశాబ్ది ఉత్సవాలు'

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తయినందున జూన్ 2 నుండి 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ప్రభుత్వం నిర్వహించాలని పేర్కొనడంతో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ జెడ్పీ సీఈఓ రఘువరన్ జిల్లా ప్రజా పరిషత్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహదేవపూర్ మండలంలో ఉత్సవాలు సమర్థవంతంగా నిర్వహించుటకు తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ రాణిభాయి రామారావు, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, ఐకెపి ఏపిఎం రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి ప్రభావతి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సిహెచ్ కరుణాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బాలాజీ నగర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఇస్లావత్ మౌలిక వినోద్ నాయక్ ఆధ్వర్యంలో పంచాయతీ గ్రామాల ప్రజలతో మాట్లాడారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల వల్ల నేరాలను సులభంగా అరికట్టవచ్చని అన్నారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో దొంగతనాలను నివారించేందుకు ఎంతగానో సహకరిస్తాయని అన్నారు. దాతల సహకారంతో గ్రామస్తులు సమిష్టిగా కృషి చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధం కావాలన్నారు. వర్షాకాలంలో ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్ ద్వారా రహదారులను ధ్వంసం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. హెల్త్ సబ్ సెంటర్, ఆరోగ్య సమస్యలుంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లం రోజా ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.



వరి ధాన్యం వెంటనే కొనాలి : కాంగ్రెస్

నవతెలంగాణ మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్, సూరారం, బొమ్మపూర్, అంబటి పెల్లి, అన్నారం లోని వడ్ల కొనుగోలు కేంద్రాలలో, కల్లాలలోనే ధాన్యం నిలువలు ఉన్నాయని వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని జడ్పిటిసి గుడాల అరుణ, కాంగ్రెస్ నాయకులు కోరారు. కలెక్టర్‌ను మంగళవారం కలిసి విన్నవించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి, ప్రకతి వైపరీత్యాలకు తట్టుకొని, అనేక కష్టాలకు ఓర్చుకొని, రైతు పంట పండిస్తే సమయానికి అమ్ముకోలేక, లారీలు సకాలంలో రాక, అకాల వర్షాలు పడి రైతు కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకంలో కూడా అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ఎలక్ట్రిక్ కాంటాలు పెట్టించి, త్వరగా. లారీలు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. సుమారు 80 నుండి 100 లారీల వరి ధాన్యం లోడు కల్లాలలోనే ఉందని అన్నారు. ఎంపిటిసి ఆకుతోట సుధాకర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, అధికార ప్రతినిధి వెంకటరమణ, యూత్ నాయకులు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఫారెస్ట్ అధికారుల దాడులు వెంటనే అరికట్టాలి

సీపీఐఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు



నవతెలంగాణ-భూపాలపల్లి

ఫారెస్ట్ అధికారుల దాడులు వెంటనే అరికట్టాలని పెట్టినటువంటి అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ శ్రామిక భవన్లో జిల్లా కమిటీ సమావేశానికి వెలిసెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా బందు సాయిలు ముఖ్య హాజరై మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనునిత్యం ఫారెస్ట్ అధికారుల దాడులు, దమనాఖాండలు ఆదివాసులపై జరుగుతున్నాయన్నారు. పలిమెల మండలం లోని బొడైగుడెంకు చెందిన రైతు గత 20 సంవత్సరాలుగా సాగుచేసుకొని జీవనం గడుపుతున్న వ్యవసాయ భూమిలో ప్రతి సంత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ట్రాక్టర్ తో దుక్కి దున్నుతుండగా సోమవారం రోజున ఫారెస్ట్ అధికారులు ట్రాక్టర్ నీ అక్రమంగా పోలీసు అధికారుల అండతో పట్టుకొని వెళ్లడం జరిగిందన్నారు. భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి రేంజ్ పరిధిలో ఉన్న వెన్నెల మడుగు ఆదివాసి గూడెంపై దాడి చేసి గుడిసెలను మొత్తం కూల్చి జెసిబి డోజర్ తో నెట్టేసి కాల్చి బూడిద చేశారని పేర్కొన్నారు. ఈ దాడుల పరంపర నిరంతరం కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వమే జూన్ 24 నుండి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేస్తానని,వాటికి రైతు బంధు, నీళ్ళు, కరెంటు ఇస్తామని చెబుతుంటే, మరో వైపు ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఫారెస్ట్ అధికారులు రైతులపై దాడులు చేయడం ఇదెక్కడి అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు ఫారెస్ట్ అధికారులు కట్టుబడి ఉండాలని సూచించారు.వెంటనే ఫారెస్ట్ అధికారుల దాడులు ఆపాలని, అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని, ఆదివాసులపై ఆదివాసి గుడాలపై దాడులు దమణ ఖాండలు ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య,ప్రీతి,శ్రీకాంత్ పార్టీ నాయకులు శేఖర్, శ్రీధర్,కిట్టు రమేష్ తదితరులు ఉన్నారు.

ఆదివాసీల ప్రజాదరణ మరువలేను

సామాజిక న్యాయ వేధిక జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ఆదివాసీ ప్రజల ఆదరణ మరువలేనిదని సామాజిక న్యాయ వేదిక జిల్లా అధ్యక్షురాలు మడే పూర్ణిమ అన్నారు. మంగళవారం మండలంలోని వాడగూడెం గ్రామంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న పూర్ణిమను ఆదివాసీ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్ణిమ మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లోని సహచరులు, క్లాస్ మెట్స్, గ్రామాల ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ఆదరించి, ఆశీర్వదించడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయంగా ముందడుగు వేస్తే పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని వారు భరోసా ఇవ్వడంతో రాజకీయలపై ఆసక్తి పెరిగిందన్నారు. ములుగు జిల్లా ప్రజల సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ప్రజలు ఆశీర్వదిస్తే నిరంతరం ప్రజల్లో అందుబాటులో ఉండి ప్రజా సంక్షేమం కొరకు పోరాడుతానని పూర్ణిమ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మడే బిక్షపతి, సీదరగడ్డ సుజాత, ఈశ్వరి ఎలుగొండ కుమారి, బంగారు రమాదేవి, సుస్మిత, రేగ స్వరూప, మోడం సుజాత, లత, మడె సంధ్య, చౌలం కవిత, మోడెం వెంకటేశ్వర్లు, నాగరాజు, వాసం క్రిష్ణ మూర్తి, జబ్బ శ్రీను, మహిళా సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎంపీపీ మందల లావణ్య

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని రైతులు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తుందని భూపాలపల్లి ఎంపీపీ మందల లావణ్య సాగర్ రెడ్డి అన్నారు మంగళవారం భూపాలపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లావణ్య అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఎంపీపీ లావణ్య మాట్లాడుతూ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి సంపూర్ణ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలకు తారు రోడ్లు త్రాగునీరు తదితర మూలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలతో పాటు పట్టణాల అభివద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడాలని కొన్ని శాఖల అధికారులు విధినిర్వహణలో చాలా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గతంలో పలు మార్లు అధికారులను హెచ్చరించిన వారు మారటం లేదని అన్నారు. మండల సర్వసభ్య సమావేశాలకు సైతం సరిగా హాజరు కావడం లేదని ఎంపీపీ మండిపడ్డారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో శానిటేషన్ పనులు ప్రారంభించాలని పైపులైన్ లీకేజీలు సరిచేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. జూన్ రెండో తారీకు నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 3న భూపాలపల్లి మండలంలోని నాగారం దీక్షకుంట పెద్దాపూర్ నేరేడుపల్లి కొంపల్లి రైతు వేదికల్లో రైతు దినోత్సవం జరుపుకోవాలని, ఏడవ తేదీన సాగునీటి దినోత్సవం 8న ఊరూరా చెరువుల పండుగలను జరుపుకోవాలని అన్నారు. జూన్ 2 నుండి 22 వరకు రోజుకో కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం రూపకల్పన చేసిందని అన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జంగేడు పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, ఎంపీడీవో అనిల్ కుమార్ వైస్ ఎంపీపీ సముద్రాల దీపారాణి శ్రీనివాస్, ఎంపీ ఓ నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

హేమాచల ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : గ్రామస్తులు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ అభివద్ధికి గ్రామస్తులం కట్టుబడి ఉన్నామని మల్లూరు గ్రామస్తులు ఆలయ దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ, ఆలయ చైర్మన్ నూతులకంటి ముకుందంలకు తెలిపారు. సోమవారం ఈవో అధ్యక్షతన ఆలయ కళ్యాణ మండపంలో జరిగిన రహస్య సమావేశానికి గ్రామానికి చెందిన మాజీ చైర్మన్‌లు పూజారి సమ్మయ్య, ముగులుట్ల సత్యనారాయణ, అన్ని వర్గాలకు చెందిన ముఖ్య నాయకులు హాజరై ఆలయ అభివద్ధిపై చర్చించారు. కొంత కాలంగా హేమాచలంలో బ్రహ్మోత్సవాల అనంతరం సందర్శకుల సౌకర్యార్థం కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, హెూటల్లు, కూల్ డ్రింక్స్, బొమ్మలు, ఫ్యాన్సీ ఐటమ్స్ అమ్మకుండా ఓ వర్గానికి చెందిన నాయకులు కోర్టులో కేసులు వేయడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలగడమే కాకుండా ఆలయానికి వచ్చే ఆదాయం తగ్గిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆ వర్గం నాయకులతో సమాలోచనలు చేసి మల్లూరు గ్రామానికి చెందిన అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పించి హేమాచల గుట్టపై సందర్శకుల సౌకర్యార్థం కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, హెూటల్లు, ఫ్యాన్సీ దుకాణాలు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివద్ధికి క్రుషి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. జూన్ 10న మరో సారి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సమావేశమై ఆలయ ప్రాంగణంలో కొబ్బరికాయల షాపులు రెండు (ప్రతి నెల 30 వేలు), హెూటల్, కూల్ డ్రింక్స్ మూడు షాపులు(ప్రతి నెల 18 వేలు), ఫ్యాన్సీ, బొమ్మల షాపులు మూడు(ప్రతి నెల 7 వేల 5 వందలు) ఆలయానికి కట్టి షాపుల ఏర్పాటు చేసి ఆలయానికి నిధులు సమాకూర్చే విధంగా కట్టుబడి ఉండాలని గ్రామస్తులు, ఆలయ అధికారులు, అర్చకులు సమావేశంలో సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చినట్లు తెలిసింది. అదే విధంగా నాలుగు సంవత్సరాలుగా గ్రామానికి చెందిన ఓ పత్రికా విలేకరి ఉచిత అన్నదానం కార్యక్రమానికి కూరగాయల పేరుతో ఆలయ అధికారుల నుండి నెల నెల వేల రూపాయలు తీసుకున్నట్లు ఆరోపణలున్నందున ఇకపై ఉచిత అన్నదానం కార్యక్రమానికి గ్రామానికి చెందిన కిరాణం, కూరగాయల వ్యాపారులు వ్యాపార ధోరణిలో కాకుండా సామాజిక సేవలో భాగంగా కిరాణం సామాను, కూరగాయలు తక్కువ రేట్లకు అందించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జూన్ 10న హేమాచల కళ్యాణ మండపంలో జరిగే అభివద్ధి కమిటీ సమావేశంలో ప్రకటించనున్నట్లు సమాచారం



రెడ్డి కార్పోరేషన్ కోసం నిరంతర పోరాటం

నవతెలంగాణ-మంగపేట

పాలకులు రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసేదాకా రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణకమిటి నిరంతర పోరాటాలు చేస్తుందని జిల్లా రెడ్డి సంఘం అద్యక్షుడు మాచిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోమటిపల్లిలో రోజు ములుగు జిల్లా రెడ్డి సంగం అధ్యక్షులు మాసిరెడ్డి వెంకరెడ్డి ఆత్మీయ సమ్మోళనం నిర్వహించి జూన్ ఒకటిన హన్మకొండ జిల్లా కేంద్రంలో జరగబోయే రెడ్డి కార్పొరేషన్ సాధనకు రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (రెడ్డిఐకెసి) పోస్టరావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గ్రామ గ్రామాన రెడ్డి ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసి రెడ్డి కార్పోరేషన్ సాధనకు పోరాడుతుందన్నారు. రెడ్డి కులస్థులంటే ధనికమైన కుటుంబాలనే అపోహ ఉందని కాని నిత్యం జరిగే బ్రతుకు పోరులో ప్రతి కూలి పనుల్లో రెడ్డి సామాజిక వ్యక్తులు పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి సామజిక వర్గంలో నిరు పేదలు ఆర్ధికంగా చితికిపోయిన కుటుంబాలున్నాయని వారు తమ పిల్లల్ని ఉన్నతమైన చదువులు చదివించలేక ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలున్నాయని గుర్తు చేశారు. కనుకనే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుకు డిమాండ్ పెరిగిందని పాలకులు వెంటనే రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల ఫండ్ ఇవ్వాలని వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.



కిష్టారావుపేట గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కిష్టారావుపేట గ్రామంలో మంగళవారం ఉదయం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని.. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ పూర్ పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా పర్యటనకు విచ్చేసిన గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ని మంగళవారం ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ నివాసంలో ప్రత్యేకంగా కలిసి తమ నియామకానికి సహకరించిన సత్యవతి రాథోడ్ కి ములుగు యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పార్టీ అభివద్ధిలో యువతది కీలక పాత్ర అని అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి, సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి గడపకు తీసుకెళ్లే విధంగా యువకులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. రాజకీయాల్లో ఎదగాలనుకునే యువతకు కేసిఆర్ ఉద్యమ ప్రస్థానం నుంచి నేటి వరకు అనేకమంది విద్యార్థి నాయకుల్ని ప్రజాప్రతినిధులుగా కార్పొరేషన్ చైర్మన్‌లుగా చేసిన ఘనత ఉందని కాబట్టి పార్టీలో కష్టపడే ప్రతి యువకుడికి ఉద్యమకారుడికి సముచిత స్థానం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికులను బీమా గడువు పెంచాలి : జనగాం శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-హన్మకొండ

గీత కార్మికులకు ప్రభుత్వం అమలు చేస్తున్న గీత కార్మిక బీమా దరఖాస్తు గడువును పొడగించాలని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గీత భీమా పథకంలో గీత కార్మికుల ఆధార్‌కార్డులు, నామిని ఆధార్ కార్డులు సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా కనీసం వారం రోజులు గడువు ఇవ్వకుండా వెంటనే ఇవ్వాలని గీత కార్మికులను ఒత్తిడి చేస్తుండటంతో గీత కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. గీత కార్మికులు పోరాడి సాధించుకున్న బీమాకు ఎగనామం పెట్టి, దానికి బదులుగా రాష్ట్ర ప్రభుత్వం గీత బీమా ప్రకటించింది కానీ ఇందులో విధివిధానాలు రూపొందించలేదు.

దరఖాస్తులు ఇవ్వడానికి వారం రోజులు సమయం ఇవ్వాలని, ఇచ్చిన ఆధార్‌కార్డుల ఆధారంగా అక్షర దోషాలు లేకుండా నమోదుచేయాలని ఎక్సైజ్ అధికారులను కోరారు.

లోడీలో ఫాదర్లకు స్వాగత, వీడుకోలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం ఫాతిమానగర్‌లో లోడి స్వచ్ఛంద సంస్థ నందు మంగళవారం స్వాగత, వీడుకోలు సమావేశం నిర్వహించడం జరిగింది. లోడీ స్వచ్ఛంద సంస్థ మాజీ డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి జనగామ క్రీస్తు జ్యోతి కళాశాల డైరెక్టర్‌గా బదిలీ కాగా, లోడీ సంస్థ నూతన డైరెక్టర్ గా హుస్నాబాద్ సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.ఇన్నారెడ్డి పదవీబాధ్యతలు స్వీకరించడంతో లోడి సంస్థ సిబ్బంది ఇద్దరికి స్వాగత, వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఫాదర్ విజయపాల్ రెడ్డి లోడిసంస్థ డైరెక్టర్‌గా అందించిన సేవలను అభినందించారు. అనంతరం నూతన డైరెక్టర్ గా ఎస్ ఇన్నారెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలల పూడికతీత శరవేగంగా పూర్తి చేయండి

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

నాలల పూడికతీత శరవేగంగా పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఆదేశించారు. మంగళవారం బల్దియా పరిధి 11వ డివిజన్ లోని భద్రకాళినాలాలో కొనసాగుతున్న పూడిక తీతపనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వర్షాకాలంలో ముంపు నివారణ చర్యలలో భాగంగా గ్రేటర్ వరంగల్ పరిధిలో 33 ప్రధాననాలల పూడికతీత కొనసాగుతున్నదని, ఇప్పటికే 70 శాతం పూర్తయిందని పనుల్లో వేగంపెంచి జూన్ 2 కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా రూపొందించిన ఆప్ లో పూడికతీత నమోదు ఎప్పటికప్పుడు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, ఏ.ఈ.శ్రీకాంత్,స్థానిక నాయకులు పరశురాం తదితరులు పాల్గొన్నారు.

1098కు అనూహ్య స్పందన

హసన్‌పర్తిలో నిలిచిన బాల్య వివాహం

తల్లిదండ్రులకు ఐసీడీఎస్ కౌన్సెలింగ్ : పరారీలో పెళ్లి కూతురు



నవతెలంగాణ-హసన్‌పర్తి

1098కు అనూహ్య స్పందన లభించింది. ఓగుర్తు తెలియని వ్యక్తి 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తిలో బుధవారం బాల్య వివాహం జరుగుతుందని పెళ్లి కార్డుతో సహా వాట్సాప్ కాల్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బాలలపరిరక్షణ సమితి సోషల్ వర్కర్ జీ.సునీత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ వి.స్వరూప, 1098 టీం మెంబర్లు ఎం.శృతి, రమేష్, ఏఎస్సై జనార్ధన్ పోలీసు సిబ్బంది హసన్‌పర్తికి చేరుకున్నారు. హసన్‌పర్తిలోని పెద్దమ్మ నర్సింహారాములు, జ్యోతి దంపతుల కూతురు సాత్విక వివాహం అవుతుందని తెలుసుకొని ఆరాతీశారు. వధువు మైనర్ అని వచ్చిన ఆరోపణలపై ఆరా తీశారు. అమ్మాయి ఎల్లాపూర్ లోని ఓ ప్రభుత్వ గురుకులంలో ఈవిద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాసినట్లు గుర్తించారు. ఆధార్‌కార్డు ప్రకారం ఆ వధువు మేజర్‌గా ఆధారాలు చెబుతున్నాయి. ఈ విషయంపై వధువు తల్లిదండ్రులను వివరణ కోరగా తన కూతురు పాఠశాలకు ఆలస్యంగా వెళ్లడం వల్ల సంబంధిత హెచ్ఎం పదవ తరగతి విద్యను దృష్టిలో పెట్టుకొని పుట్టిన తేదీతప్పుగా నమోదు చేశారనితెలిపారు. దీంతో సంబంధిత అధికారులు మైనర్ బాలిక వివాహ ఆరోపణలపై న్యాయవిచారణ కోసం హన్మకొండలోని చైల్డ్ వెల్ఫేర్ సొసైటీకి తల్లిదండ్రులను తరలించగా నవ వధువు హాజరు కాలేదని అధికారులు చెబుతున్నారు.

నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలని

సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లో అధికారం, పలుకుబడితో రైతులు నష్టపోయారని సీపీఎం మండల కార్యదర్శి ఈదునూరి వెంకన్న దుయ్యబట్టారు. నెలరోజులుగా స్థానిక మార్కెట్లో మక్కలు, వరి ధాన్యం రైతులు తీసుకువచ్చిఆందోళన చెందుతున్నా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు. పలుకుబడి ఉన్నవారికి బస్తాలు ఇవ్వడం జరిగిందని అదేమీలేని రైతులు కనీసం బస్తాలు కూడా నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు పెట్టిన వాటిని కూడా తరలించకపోవడం వలన కాంటాలు అయినవి, కానివీ కూడా తడిసి ముద్దయ్యాయన్నారు. నెక్కొండ మార్కెట్లో తడిసి ముద్దైన వరి ధాన్యం, మక్కలను ప్రభుత్వమే చివరిగింజ వరకు కొనుగోలుచేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. అకాలవర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు దిగివచ్చి వరి ధాన్యం మక్కలను కొనుగోలు చేసి తరలించాలని లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎంనాయకులు ముత్తయ్య, రైతులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల బెడదను అరికట్టాలి


తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకరయ్య



నవతెలంగాణ-మట్టెవాడ

నకిలీ విత్తనాలను బెడదను అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేయాలనీ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వీరగుణ శంకరయ్య అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఏఐకేఎస వరంగల్ జిల్లా సమితి సమావేశం ప్రభాకర్ అధ్యక్షతన శివనగర్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ గతంలో వడగండ్ల వానలకు మొక్కజొన్న వరిపైర్లు ఇతర కూరగాయల పంటలు నష్టపోవడం జరిగింది ప్రభుత్వం యంత్రాంగం చేత సర్వే చేయించి మొక్కజొన్నకు నష్టపోయిన రైతులకు రూ.10వేలుబ్యాంకులో వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి నేటి వరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించ కపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని శంకరయ్య మండిపడ్డారు. మొక్కజొన్నలు, వరి ధాన్యం కొనుగోలు చేయుటకు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇప్పటికే తక్షణమే కొనుగోలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు నకిలీ విత్తనాలు అంటగడుతూ వారిని అప్పుల ఊబిలోకి దించుతున్నారని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని నకిలీ విత్తనాల బెడదను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదని సబ్సిడీతో కూడిన మేలురకమైన విత్తనాలను రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు జోసఫ్, ఎం ఎ పాషా, అటుకుల ప్రభాకర్ రెడ్డి, కందిక పుష్ప, నేను విపుల తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాగర్జన'ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

కొత్తగూడెంలో జూన్ 4న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ మండల నాయకులు బత్తిని సదానందం పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు సర్వేనెంబర్ 633 లో గుడిసె వాసుల సమక్షంలో ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాన్ని మంగళవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సింగరేణి ప్రైవేటీకరణ, నూతన మైన్స్ కొరకు పోరాటం, సొంతింటి సౌకర్యం, నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని, విభజన హామీల అమలు, బయ్యారం ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయం, ఖాళీ ఉద్యోగాల భర్తీ, రైతు రుణమాఫీ, పోడుభూముల సమస్యల పరిష్కారం, అర్హులైన వారికి దళితబంధు, మైనార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు రావాల్సిన నిధుల వాటా వచ్చేలా పోరాటం, కొత్త రేషన్ కార్డుల జారీ, అనేక సమస్యలపైన ప్రజలను చైతన్య పరచడానికి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలేతగిన బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, మారపల్లి క్రాంతి కుమార్, రమాదేవి, రాజమణి, గుడిసె వాసులు పాల్గొన్నారు.

కార్మికవర్గ ఐక్యత, హక్కులకై సీఐటీయూ కృషి











నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఐక్యత, పోరాటం నినాదంతో ఏర్పడిన సీఐటీయూ దేశంలోని కార్మికవర్గ ఐక్యత, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గత 53 ఏళ్లుగా కృషి చేస్తుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పేర్కొన్నారు. మంగళవారం యూనివర్సిటీ క్రాస్ రోడ్డు వద్ద సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా రాగుల రమేష్ ఆవిష్కరించి మాట్లాడారు. దోపిడి రహిత సమాజం కోసం సమ సమాజం నిర్మాణం కోసం కార్మికులకు కనీస వేతనాలు పని భద్రత ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని రమేష్ తెలిపారు దేశంలో గత తొమ్మిది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే విధంగా కులం మతం ప్రాంత వైశాల్యాలను రెచ్చగొడుతూ పరిపాలన చేస్తుందని దానికి వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధపడాలని కోరారు పెట్టుబడిదారులు యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు కార్మిక కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని దీని వలన దేశంలో ఉన్న ఉద్యోగ కార్మికులకి భంగం వాటిల్లిందని తెలిపారు కార్మికుల కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీనిఅమలు చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మెట్టు రవి, మొగిలి రాజేందర్, రవికుమార్, మధు సంఘాల శ్రీనివాస్ లక్ష్మి బతుకమ్మ లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

మట్టెవాడ : సీఐటీయూ అంటేనే నిరంతరం కార్మికుల హక్కుల కోసం శ్రమను దోచుకునే దోపిడివర్గాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసే జెండా ఎజెండా అని వరంగల్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. సిఐటియూ 53 ఏళ్ల సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జిల్లా కమిటీ నాయకుడు గున్నాల ప్రభాకర్ అధ్యక్షతన వరంగల్ బట్టల బజారులో ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జెండాను ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 135 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని దినాల కోసం వీరోచితమైన పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి హక్కులను సాధించుకున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం 9 ఏళ్లఅధికార కాలంలో సరళీకత ఆర్థిక విధానాలు ముందుకు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే విధంగా యాజమాన్లకు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తిరగదోడి అదానీ అంబానీ పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికుల పొట్టలు కొట్టే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు.

బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను తీసుకువచ్చి కార్మికులకు మతం రంగుపులిమి హక్కుల మీద పోరాటం చేయకుండా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. సమ్మెలు చేయకుండా, సంఘాలు పెట్టుకోకుండా చేయకుండా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మిక ఐక్యతను పక్కదారి పట్టించి విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు. మతాన్ని రాజకీయ స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తూ కార్మిక వర్గ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగడుతూ సిఐటియూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాల వల్ల పారిశ్రామిక రంగం సంక్షేమములో కురుకపోయిందన్నారు అభివృద్ధి కుంటుపడి కార్మికుల శ్రమ దోపిడీ బాగా పెరిగిందని రామస్వామి అన్నారు అందుకోసమే బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా హక్కులను కాపాడుకోవడం కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మీర్ షాజియా, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, అప్పాజీ, వాణి, శ్రామిక మహిళా కార్యదర్శి దివ్య, జుబేదా, రవీందర్, ఇస్మాయిల్, యాకూబ్ పాషా, రవీందర్, మహబూబ్, దస్తగిరి, ప్రసాద్, మాశుబి, సూరయ్య, సౌమ్యశ్రీ ,మురళి, రాజు, పెంటయ్య, తుమ్మ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా మండల కేంద్రంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు కార్మికులను ఐక్యం చేసి సంఘం నిర్మాణం చేసి పోరాటాల దిశగా ముందుకెళుతూ ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిర్విరామమైన పోరాటం చేస్తుందని అందుకు హక్కులు సాధించుకోగలుగుతున్నామని ఐక్యత పోరాటాల నినాదంతో రాష్ట్రంలోఅనేక కార్మిక సంఘాలు ఉద్యోగ భద్రత సాధించుకున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సమ్మెలు,సదస్సులుర్యాలీలుచేస్తూ కార్మికుల హక్కులను సాధిస్తుందని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం42 కేంద్ర కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులు గా విభజించటంవల్ల కార్మిక వర్గం తీవ్ర అన్యాయానికి గురవుతుందని కొత్తగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోభూక్యనరేష్ మండల అధ్యక్షుడు చెలకలపల్లి వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షుడు ఈదులూరు సాయిలు, మీరు మదర్, ఈదునూరి బిక్షపతి, ఎస్.యాకయ్య, బి.ఆదిరెడ్డి, వి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీవోస్ కాలనీ : సిఐటియు హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తాలో సీఐటీయు 53 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హనుమకొండ సౌత్ మండల కమిటి కో కన్వీనర్ ఎన్నాము వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా, రైతు మరియు కార్మికవ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని తెలిపారు. ఇలాంటి విధానాల వలన దేశ రాజధాని నడిబొడ్డున రైతులు ఉద్యమం చేయాల్సి వస్తుంది అని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలన్నీటిని ప్రైవేటు పరం చేస్తూ అనేకమంది కార్మికులను రోడ్డున పడేస్తుంది అని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవ్యతిరేక విధానాలను మానకపోతే సిఐటియు తరపున దేశవ్యాప్తంగా అనేక పోరాటాలుచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సౌత్ మండల కార్యదర్శి సంపత్, బిల్డింగ్ రంగం కార్యదర్శి జడ రమేష్, మరియు సీఐటీయూ సౌత్ మండల కమిటీ సభ్యులు యాదగిరి, శ్రీను, లక్ష్మణ్, సురేష్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : సీఐటీయూ జెండా 53ఏళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ దుపాకి రాజు జండా ఆవిష్కరణ చేశారు.సిఐటియు అంటేనే నిరంతరం కార్మికుల హక్కుల కోసం శ్రమను దోచుకునే దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం చేసే జెండా అన్నారు. 153వ సంవత్సరాల క్రితం బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, వెట్టి చాకిరి వ్యతిరేకంగా 8 గంటల పని దినాల కోసం వీరోచితమైన పోరాటం చేసి ప్రాణత్యాగాలు చేసి హక్కులు సాధించుకున్నారు. బిజెపి ప్రభుత్వం 9 ఏళ్లుగా అధికారంలో కార్మిక హక్కులను కాలరసే విధంగా యజమానులకు కార్పొరేట్ శక్తులకు ఆదాని అంబానీ పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికుల పొట్ట కుట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు పోలబోయినశ్రీనివాస్,గ్రామ అధ్యక్షులు చిర్ర శోభన్ బాబు,కార్యదర్శి సాంబయ్య,సత్యం, కొర్నేలు,అశోకు,శంకర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికులు పోరాడాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై కార్మికులు పోరాడాలని ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. జిల్లాలో కార్మిక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమకొండలోని బాలసముద్రం రుద్రమదేవి ఆటోఅడ్డలోని ఆటో కార్మికులను, నిట్‌లోని సెక్యూరిటీ కార్మికులను, సుబేదారి ఆటోఅడ్డాలోని ఆటో కార్మికులు, షాపింగ్‌మాల్‌లను సందర్శించి ఉద్యోగుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ పేర్ల మీద నూతన విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొడుతుందని అన్నారు. గతంలో పనిచేస్తున్న కార్మికులకు షాప్‌అండ్ఎస్టాబ్లిష్మెంట్‌యాక్ట్ ప్రకారం ఈఎస్ఐ, పీఎఫ్ సర్వీస్ తదితర అంశాలను చట్ట ప్రకారంగా ఇచ్చేవారని నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఈరోజు కనీస వేతనం పెంచాలంటే యాజమాన్యంపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందున్న పద్ధతిలో ప్రభుత్వమే వేతనాలను విడిఎపాయింట్స్ ద్వారా నిత్యం పెరుగుతున్న ధరలతో దానికి నియమనిబంధనలతో వేతనాలు కూడా పెంచేవారని ఈరోజు కేంద్ర ప్రభుత్వం తీసుకొని నిర్ణయాల వల్ల పదిమందికంటే ఎక్కువ పని చేస్తే ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం ఉండేది షాపు యజమాని ఇష్టముంటే ఈఎస్ఐ, పిఎఫ్ కట్టవచ్చు లేకుంటే లేదు విధానం తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలపై కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఈనెల 31న కార్మిక యుద్ధభేరి నిర్వహిస్తున్నామని కార్మిక యుద్ధబేరికి ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు హరీష్ రావు పాల్గొంటారని కావున కార్మిక యుద్ధభేరిని కార్మికలోకమంతా ఏకమై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంక్షేమ మాసోత్సవ కోఆర్డినేటర్లు పుల్ల శ్రీనివాస్, జాన్సన్, కేశోజు ప్రణయ్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అద్భుతమైన ప్రగతి... ప్రజలకు అర్థమైయ్యేలా ప్రచారం

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పోలీసులు భాగస్వామ్యం : సీపీ రంగనాథ్





నవతెలంగాణ-నర్సంపేట

గడిచిన తొమ్మిదేండ్లలో తెలంగాణ రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించిందని... తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలకు అర్థమైయ్యేలా ప్రచారం చేయడంలో పోలీసులు భాగస్వాములవుతారని వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ తెలిపారు. బుధవారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాగునీరు,విద్యుత్‌రంగాల్లో అద్భుతమైన ఫలితాలను సాధించిందన్నారు. దాని ఫలిత మే నేడు 62 లక్షల ఎకరాలసాగు నేడు 122 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వ్యవసాయంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లిందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చినట్లయితే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం 3.20లక్షలకు పెరిగిందని గణంకాల ద్వారా తెల్సుతుందని తెలిపారు.

ఇదేకాకుండా ప్రజలకు రక్షణ కల్పించడంలో తెలంగాణ పోలీసులు ముందు వరసలో ఉన్నారని గుర్తు చేశారు. త్వరితగతిన నేర పరిశోదన, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడానికి ప్రభుత్వం తగిన టెక్నాలజీని, వాహనాలను సమకూర్చిందన్నారు. కమిషనరేట్ పరిధిలో 20వేల పైగా సీసీ కెమెరాలను అమర్చడం వల్ల కేసుల విచారణ, నేరం విచారణకు ఎంతగానో ఉపయోగపడుతందని చెప్పారు.ఇంకా సమస్యలు ఉన్నాయని ఈఉత్సవాల్లో పోలీసులు ప్రజలను అడిగి వాటి పరిష్కారానికై కృషి చేస్తామని తెలిపారు.


నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షా

నియోజకవర్గ అభివృద్ధి, దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ప్రావీణ్య వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.నర్సంపేట పట్టణంలో రూ.5 కోట్లతో పాకాల ఆడిటోరియం ఈ ఉత్సవాలలో ప్రారంభించడానికి మిగిలిపోయిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కుమ్మరి కుంట పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని, పట్టణంలో ఎస్ఎఫ్‌డీ కింద రూ.30 కోట్లతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. ఇదేకాకుండా నియోజకవర్గంలో రూ.220 కోట్లతో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌చే రోడ్ల పనులు కొనసాగుతున్నాయన్నారు. వీటిని నిర్ణీతగడువులో పూర్తిచేయడానికి ఇంజనీరింగ్ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పది రోజుల్లో పూర్తి చేసి రోడ్ల రిస్టోరింగ్ మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు.

అన్ని శాఖల పురోగతిని రూపొందించి దశాబ్ది ఉత్సవాలలో ప్రజలకు ప్రచారాల ద్వారా తెలియజెప్పి మరింత అభివృద్ధి చేపట్టడానికి తగిన సహకారం కోరుతామని కలెక్టర్ తెలిపారు. అధికారులు ప్రణాళిక బద్ధంగా శాఖల వారిగా పురోగతి నివేదికలను రూపొందించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ పీ.కరుణాకర్, అదనపుకలెక్టర్లు అశ్విని‌తానాజీ వాకడే, వాత్సల్య వివిధ జిల్లా స్థాయి, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-ఐనవోలు

నిరుపేదల ఆరోగ్యానికిఅండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని కొండపర్తికిచెందిన కట్కూరి మాణిక్యం అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి ఎమ్మెల్యే నివా సంలో లబ్దిదారులకి అందజేశారు.

తరుగుపేరుతో రైతులను దగా చేస్తున్న నేతలు : కిసాన్ కాంగ్రెస్





నవతెలంగాణ-చెన్నారావుపేట

పేరుకే ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. మద్దతు ధర మాటేమోగాని ఆ కేంద్రానికి వెళితే నిర్వాహకులు, మిల్లర్లు, వారిని ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులు అన్నదాతలను నిలువుదోపిడీ చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌రావు మాట్లాడుతూ రైతులు రాత్రింబవళ్లు కష్టపడి సాగుచేసిన ధాన్యాన్ని కల్లాల వద్దకు తీసుకొస్తే అధికారులు, మిల్లర్లు, సొసైటీలు నిలువునా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎలాంటి నియమ నిబంధనలు పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు నిబంధనలను బేఖాతర్ చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కొనుగోళ్లలో సంచి దగ్గర 2 కిలోల ధాన్యం అదనంగా తీసుకుంటున్నారని చెప్పారు. మిల్లర్లకు మాత్రమే ప్రభుత్వం తరుగు పేరుతో నూటికి రూ.10లు ఇస్తుంటే, మరో రూ.10లు రైతుల నుంచి ఎందుకు వసూలు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇలా ఒక్కలారీకి రూ.35వేలు మిల్లర్లు లాభపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విధంగా దగా చేస్తుంటే ప్రజాప్రతినిధులను ఎందుకు నిలదీయడం లేదన్నారు. 2018 ఎన్నికలకు ముందు ఇస్తామన్న రుణమాఫీ ఇంకెప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆందోళనతో ప్రధాన రహదారిపై ఇరువైపులా వాహనాలు బారులు తీరాయి. దీంతో ఎస్సై తోట మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని నాయకులను సముదాయించి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడం ఆందోళన విరమించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, బండి పద్మ, మండల అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, ఎర్రల్ల బాబు, రూపిక శ్రావణ్, నన్నే బోయిన రమేష్, మంచాలసదయ్య, సర్పంచ్ తోటిరమేష్ పావని, అమిరుద్దీన్, నరసయ్య, వీరేందర్‌నాథ్ పాల్గొన్నారు.

ప్రజాగర్జనకు వేలాదిగా తరలిరండి



నవతెలంగాణ-మహబూబాబాద్

జూన్ 4న కొత్తగూడెంలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జన భారీ సభ జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్‌లోని వీరభవన్‌లో ప్రజాగర్జన పోస్టర్లను విజయ సారథి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గద్దె దింపడానికి, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అధిక ధరలు తగ్గించాలని, పోడు రైతులకు అందరికీ పట్టాలివ్వాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, రాష్ట్రంలో భూమి లేని వారికి ప్రభుత్వం ఇంటి స్థలాలు, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇంటి నిర్మాణాలకు 5 లక్షల రూపాయలు, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మొద్దని, అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని జరిగే ప్రజా గర్జనకు మహబూబాబాద్ నుండి 5 వేల మంది తరలివెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింత కుంట్ల వెంకన్న, మల్లికార్జున్, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్ పర్సన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని గౌరారం గ్రామంలో తేజావత్ మల్సూర్-శాంతమ్మ కుమారుడు తేజావత్ ధర్మరాజ్ వివాహ రిసెప్షన్‌కు మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ హాజరై నూతన వధూవరులు తేజావత్ ధర్మరాజు-లలితలకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, పార్టీ మండల నాయకులు జర్పుల శ్రీనివాస్, భూక్యా రవి, శ్రీపతి ఉపేందర్, సింగరబోయిన శ్రీనివాస్, భూక్యా తులస్య, పేరం జయరాజు, బొర్రా శ్రీను, వజ్జా నరసింహరావు, తాటి బుచ్చి రాములు, కోటేశ్వర రావు, చిరంజీవి, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.



దశల వారీ ఆందోళనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం

సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 2 నుండి 12 వ తేదీ వరకు గ్రామ మండల జిల్లా స్థాయిలలో దశల వారీ ఆందోళనలు చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర కమిటీ ముద్రించిన దశల వారీ ఆందోళన కరపత్రాలను సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా బయ్యారం సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ బయ్యారం సంయుక్త మండల కార్యదర్శి బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి జూన్ 2కు దశాబ్దమైందని దశాబ్ది సంబరాన్ని ఒక ఉత్సవంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున జరుపుతున్నదని, సంబరం సంగతి సరే కానీ తెలంగాణ ఆశా ఆకాంక్ష ఎంత మేరకు నెరవేరిందన్నారు. ఉద్యమకారులు విజ్ఞులు వేసుకునే ప్రశ్న ఓ ప్రజాస్వామిక ఆకాంక్షతో నిలువెత్తు ఉద్యమం నిర్మించి వందలాది మంది బలిదానాలు చేశారన్నారు. తెలంగాణలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం అనే పదమే ఉండదన్న నినాదం పై ఎంతో ఆశలు పెంచుకున్నారన్నారు. ఫారెస్ట్‌లో పోడు భూముల పై హక్కులు దక్కుతాయని, ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి వస్తుందని, రైతు రుణం రద్దు అవుతుందని, రేషన్ కార్డులు, ఇండ్లు పెన్షన్స్ అందరికీ వస్తాయని ఆశపడ్డారని అన్నారు. ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, రైతు రుణాలను మొత్తంగా మాఫీచేయాలని, పోడుగులన్నింటికీ పట్టాలివ్వాలని, గిరిజనేతర పేదలకు సాగుహక్కులు కల్పించాలని, రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి ఇవ్వాలని, అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, ఇంటి స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని, ధరణి వెబ్సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని, ఊపా చట్టం రద్దు చేయాలని, ప్రాజెక్టులకు పంట కాలువలు తీయాలని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, బీసీ బందు అమలు జరపాలని, నిరుద్యోగులందరికీ 10,000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని, జూన్ 2 నుండి 12 వరకు ఈ డిమాండ్స్ పై తెలంగాణ ప్రజల దీక్ష దివాసుగా జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా బయ్యారం టౌన్ కమిటీ సభ్యులు ముత్యాల భద్రయ్య, చిన్నం రమేష్, మేకపోతుల శ్రీను, కిన్నెర అర్జున్, ముల్కూరి ప్రభాకర్ రెడ్డి, రవి, వీరన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పై సమీక్ష

నవతెలంగాణ-బయ్యారం



మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ చేపూరి మౌనిక అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్మన్ బిందు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జూన్ 2 నుండి 22 వరకు జరుగబోయే తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో శాఖల వారీగా చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళిక అమలు పై సమీక్ష నిర్వహించారు. సర్పంచులు, ఎంపిటిసిల నుండి అభిప్రాయాలు తెలుసుకొని వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రాబోయే దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి చేపురిమౌనిక, వైస్ ఎంపీపీ తాత గణేష్, ఎంపిడిఓ వేంకటేశ్వర్లు, తహసీల్దార్‌రమేష్,ఎంపిటిసిలు, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ బాబా, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

తొర్రూరు ఎంపీపీ, జెడ్పీటీసీలు అంజయ్య, శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



జూన్ 2 నుంచి 22 వరకు తెలంగాణ అవతరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలను జయప్రదంచేయాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు పిలుపు నిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై అధికారులు ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై గ్రామాలలో చర్చ జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గ్రామాల్లో వేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. గ్రామాలలో త్రాగునీరు, సాగునీరు సమస్య లేదన్నారు.దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధినికండ్లకు కట్టేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలలో దశాబ్ది ఉత్సవాలను పండగలా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సింగారపు కుమార్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీఓ గౌస్, సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శిలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-గూడూరు



మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బానోత్ ప్రవీణ్ ఇటీవల విద్యుత్ ఘాతంతోమృతి చెందగా అతని కుటుంబాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మంగళవారం పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ధారవత్ జోగ్యని, వంకుడొత్ హచ్చి కుటుంబాలను పరామర్శించారు. అదే గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు జాటో సంతోష్ వివాహ వేడుకకు హాజరైనారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ మౌనిక దిలీప్, ఎంపిటిసి వంకుడొత్ సరిత, మండల అధ్యక్షులు వెంకట కృష్ణారెడ్డి, మండల సర్పంచుల పురం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్, ముఖ్య నాయకులు ఉద్యమ కారుడు రామన్న నాయక్, సంపత్ రావు, కటార్ సింగ్, వెంకన్న, సుధాకర్, శంకర్, భారాస నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల చిత్రపటాల అందజేత

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయనికి మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అమీర్‌షెట్టి వీరేందర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, కొండా లక్ష్మణ్ బాపూజీల చిత్రపటాలను తహసిల్దార్ హరిప్రసాద్ మంగళవారం బహుకరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్, విఆర్ఎ.కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు.

44వ రోజుకు చేరిన వీవోఏల నిర్వధిక సమ్మె

నవతెలంగాణ-గూడూరు

వీవోఏలు చేపడుతున్న నిరువాధిక సమ్మె మంగళవారం నాటికి 44వ రోజుకు చేరింది. సమ్మెలో గూడూరు మండల వీవోఏ యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కోశాధికారి మల్ల పోయిన శ్రీలత, శారద, భారతి, సుజాత, శారద, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆవిర్భావ స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలి





నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

సీఐటీయూ ఆవిర్భావ స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలని జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే మతతత్వ శక్తులను ఓడించాలని అన్నారు. అన్ని రకాల దోపిడీ అణచివేతలను అంతం చేయాలనే లక్ష్యంతో కార్మిక వర్గం శ్రమజీవుల అందరిని ఏకం చేయాలని లక్ష్యం కోసం సీఐటీయూ పనిచేస్తుందన్నారు.కార్మికవర్గ ఐక్యతే ధ్యేయంగా అలుపెరగని పోరాటాలు చేస్తూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కార్మికుల పక్షాన కార్మికుల హక్కుల కోసం ముందుకు సాగుతుందన్నారు. మతోన్మాద ఏ జెండాతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దళితులు, గిరిజనులు, మహిళలపై అణచివేత దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, గోసంరక్షణ సాకుతో ముస్లిం, మైనారిటీల పై దాడులు చేస్తు కార్మికవర్గ ఐక్యతకు విఘాతం కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు సవరణలు చేస్తూ పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీల పారిశ్రామికవేత్తలకు, యాజమాన్యాలకు అనుకూల చట్టాలు తీస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, షేర్ సోమయ్య, షేరు సమ్మయ్య, ఆంజనేయులు, బి.యాకయ్య, ఎండి.మైబు,నాగన్న, గుంశ, అబ్బాస్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్: కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ ఎస్టీఆర్ నగర్లో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి, జల్లే జయరాజ్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం ముందుండి వారి హక్కులు సాధించడంలో ముందంజలో ఉంటుందని, కార్మికులు ,పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను నట్టేట ముంచే నల్ల చట్టాలను తెచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలించే విధంగా బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలుపెంచి ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఇప్పటికైనా పెంచిన నిత్యవసర ధరలు తగ్గించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనియెడల వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వాయి రవికుమార్, సోమారపు ప్రశాంత్ పోలెపాక రమేష్, బానోతు రాము, సోమారపు సామ్యూల్, పాల్వాయి జయమ్మ శిరస్సు అంజమ్మ, బాదావత్ శాంతి సోమారపు మౌనిక, జాషువా సోమారపు ముత్తమ్మ, విక్టర్ పాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచడంలో ప్రభుత్వ విఫలం : సీపీఎం

నవతెలంగాణ-బచన్నపేట

నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం ఆరోపించింది. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దర్ కార్యాలయంలో గోపాల్‌నగర్ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన 200 మంది తహసీల్దర్ కార్యాలయం ఎదుట నిరుపేద కుటంబాలు 6గంటల పాటు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూమిని తమకు కాకుండా అధికారంలో నాయకులకూ అప్పనంగా అప్ప చెప్పడానికీ ఇక్కడి అధికారులు చూస్తున్నారని సంబధిత కుటుంబాలు ఆరోపించారు.ఇప్పటికైన 174 సర్వే నెంబర్లలో గల భూమిని నిరుపేదలకు ఇల్లు కట్టుక్కోవడానికి అనుమతించాలని లేకపోతే అన్ని సంఘాల నాయకులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కారయదర్శి బెల్లంకొండ వెంకటేశ మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు పోలీస్ సిబ్బంది, రెవిన్యూ అధికారులు ఇక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని దానం చేయడం కోసం తహ తహ లాడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రామగల అశోక్, పర్వతం నరసింహులు, కడకంచి బాలరాజు, పత్తి యాదగిరి, కడకంచి లక్ష్మీపతి పాల్గొన్నారు.



కలిసి పని చేద్దాం రెడ్ క్రాస్ సొసైటీనీ అభివృద్ధి చేద్దాం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ/జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వితీయ మేనేజింగ్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమని, అందరం కలిసి పని చేసి అభివృద్ధి చేద్దామని జనగామ కలెక్టర్ శివలింగయ్య అన్నారు. ఈనెల 26న నూతన మేనేజింగ్ కమిటి ఎన్నిక కావడం, ఈ రోజు మేనేజింగ్ కమిటి తొలి సమావేశం ముగిసిన అనంతరం కమిటీ సభ్యులుజిల్లా కలెక్టర్‌ను లాంఛనంగా కలిసి ప్రెసిడెంట్‌గా ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పనులు ప్రారంభించాలని సూచిస్తూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఛైర్మన్ డా. డి.లవకుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ పి. గోపయ్య, కార్యదర్శి కన్న పరశురాములు, కోశాధికారి కుర్రెంల యాదగిరి, స్టేట్ ఎంసి మెంబర్ మహమ్మద్ గౌస్ మోహియుద్దీన్, మేనేజింగ్ కమిటీ సభ్యులు సి.ఉపేందర్ రెడ్డి, డా. పి.సత్యం, పి.ప్రభాకర్, క్రిష్ణ జీవన్ బజాజ్, గాదె క్యాథరిన్, బి.రజినీ తదితరులు కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

31యూనిట్ల రక్తదానం సేకరణ...

జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్ ఆసుపత్రులలో రక్తం అవసరం అనివార్యమైన పరిస్థితిలో ఉందని అధికారులు కోరిన మేరకు ఈ రోజు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి శిబిరంలో 31 యూనిట్ల రక్త దానం సేకరించారు. తొలుత కమిటీ సభ్యులు కుర్రేముల యాదగిరి, క్రిష్ణ జీవన్ బజాజ్, లయన్ శ్యామ్ సుందర్‌లు రక్తదానంతో ప్రారంభమైన ఈ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పి.సుగునాకర్ రాజు మాట్లాడుతూ జిల్లాలో అవసరానికి తగిన రక్తంసేకరణలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు సహకరించాలని కోరారు. బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డా. ఎస్.రామనర్సయ్యతో కలిసి రక్త దాతలకు ధృవ పత్రాలు ప్రధానం చేశారు. రక్తదానం చేసిన మహిళలు ఏర్రగొల్లపహడ్ గ్రామానికి చెందిన విజయశ్రీ, ఉపాధ్యాయురాలు కె.సునందల సేవానిరతిని రెడ్‌క్రాస్ చైర్మన్ డా. లవకుమార్ రెడ్డి కొనియాడారు. ఇకనుండి ప్రతినెల ఒక రక్తదాన శిబిరం నిర్వహించుటకు రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా శాఖ మేనేజ్మెంట్ కమిటి సమావేశంలో నిర్ణయించారు. ఉదయం చైర్మెన్ డా. లవకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసున్నారు. త్వరలో యువకుల సమ్మేళనం నిర్వహించి గుండె పోటు నరికట్టే సిపిఆర్ఐ కార్యక్రమం నిర్వహించాలని, తొలి త్రైమాసికంలో కనీసం 300 మంది సభ్యులను చేర్పించాలని, బ్లడ్ బ్యాంక్ వైద్యాధికారి డా.యస్.రాంనర్సయ్యను కార్యవర్గంలో సభ్యునిగా తీసుకొని వారి సేవలను పొందుటకు నిర్ణయాలు గైకొన్నట్లు సొసైటీ చైర్మెన్ డా.లవకుమార్‌రెడ్డి తెలిపారు.

పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్

నవతెలంగాణ-బయ్యారం

ఎన్నో పోరాటాల ఫలితంగా రాష్ట్రప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సేవాలాల్ సేన కమిటీ తరపున అభినందనలు తెలుపుతున్నట్లు సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రవి నాయక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 24 నుండి 30 తేదీ వరకు హక్కుపత్రాలు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఒకే విడతలో 11లక్షల ఏకరాల పోడు భుములకు హక్కు ఎత్రాలివ్వాలని లేకపోతే మరో పోడు రైతు పోరాటానికి సిద్ధం అవుతామని సేవాలాల్ సేన చేసిన పోరాటాల ఫలితంగానే పోడు భుములకు హక్కు పత్రాలు జూన్ 24 నుండి పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చిందని పేర్కొన్నారు. పోడు రైతుల పై పెట్టిన కేసులన్నీటీని బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించినట్టుగానే 11 లక్షల ఏకరాల పోడు భూములకు మొదటి విడతలోనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కొంత మంది గిరిజనులకు హక్కుపత్రాలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తే మరో పోరాటానికి సేవాలాల్ సేన సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇప్పటి వరకు జిల్లాల నుంచి అందిన సమాచారం మేరకు కేవలం 4 లక్షల ఏకరాలకు మాత్రమే హక్కు పత్రాలు సిద్ధం చేసినట్లు తెలుస్తోందని అన్నారు. సాటిలైట్ మ్యాపులను చూపెట్టి వేలాది మంది పోడు రైతుల దరఖాస్తులను తిరస్కరించారని ఆరోపించారు.

నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన కొలిపాక సతీష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



వరంగల్ పశ్చిమ నియోజక వర్గ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ మంగళవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ మేరకు సతీష్ డివిజన్ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాలగోని పరశురాములుని పరామర్శించి,ఎస్ఎస్‌సీమిలీనియం బ్యాచ్ నుండి పదివేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందించి, భవిష్యత్తులో ఏలాంటి ఆపదలు వచ్చిన మన బ్యాచ్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నీల కుమారస్వామి, కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కర్రె రవికుమార్, వేముల గణేష్, రావుల ఉపేందర్, దేవరకొండ బలరాం, గొర్ల కుమార్‌లు పాల్గొన్నారు.



కడియం యువసేన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని కడియం యువసేన సోషల్ మీడియా కమిటీలను ఏకగ్రీవంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్, కడియం యువసేన వ్యవస్థాపకులు ఎలమకంటి నాగరాజు, మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. పట్టణ యువసేన అధ్యక్షులుగా నీల సోమన్న, ఉపాధ్యక్షులుగా గొడుగు భగత్, కామల్ల రాజశేఖర్, భాస్కుల సునీల్, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక వెంకటేష్, భాస్కుల రవి, చింత నాగరాజు, నీల పర్శరాములు, ఎండీ ఫసి, సహాయ కార్యదర్శిగా గట్టు రాజు, నీల సాంబరాజు, కోశాధికారిగా అక్కపల్లి శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జీగా పిల్లి అఖిల్, జీడి మహేష్, రేండ్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా కామల్ల భీమేష్, గట్టు మురళి, గుంట సాయిరాం, మునిగాల శ్రీకాంత్, ఆకారపు సూర్య,గట్టు రాములు, పులి ఈశ్వర్ నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా ఇంచార్జీలు మేకల శ్రీకాంత్, మండల అధ్యక్షుడు యాట అశోక్, పల్లె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

నవతెలంగాణ-దేవరుప్పుల

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకని యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని, సర్వాయి పావన్న స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని వెల్లడించారు. సర్వాయి పాపన్న యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. పాపన్న గౌడ్ వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ బడుగు, బలహీన వర్గాల నాయకత్వాన్ని సముచితంగా గౌరవించుకుంటున్నదన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డిగూడెం గ్రామ గౌడన్నలు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ గౌడ సంఘం నాయకులు మొల్గూరి రమేష్, సోమనర్సయ్య, శేఖర్, శ్రీకాంత్ పులి పంపుల భాస్కర్, నవీన్, దుద్దుల అంజనేయులు, భాస్కర్ ఓడపెల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






పారిశుద్ధ్య పనులకు డీసెల్టింగ్ మిషన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు డ్రైనేజీలలో పూడికతీత పనుల కొరకు 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 23 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన నూతన డీసిల్టింగ్ మిషన్‌ను మంగళవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.పట్టణంలో పెరుగుతున్న ప్రజల జనావాసాలకు అనుకూలంగా పెరిగిన పట్టణ విస్తరణ కనుకూలంగా ఏర్పాటు చేసే మురికాలువ నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేందుకు డిసిల్టింగ్ మిషన్ కొనుగోలు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, చిట్యాల జనార్ధన్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



ప్రజా సమస్యల పరిష్కారానికై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెంలో నిర్వహించే ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా గర్జన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేందుకు లౌకిక ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలన్నారు. జూన్ 4న కొత్తగూడెంలో లక్ష మందితో నిర్వహించే వారి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యక సభ్యుడు ఎన్.అశోక్ స్టాలిన్, కాసుసాయి చరణ్, జూకంటి రవి, చొప్పరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల విడుదల పట్ల హర్షం

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనాలు విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసినందుకు సిఆర్‌టియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శాఖల మంత్రి సత్యవతి రాథోడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాలోత్ సోమేశ్వర్ నాయకులు, ధారావత్ బాలాజీ మహబూబాబాద్ అధ్యక్షులు, బాదావత్ శ్రీను, రాష్ట్ర కోశాధికారి విజయ్ కుమార్, భద్రాజి, భరత్, భీముడు, శ్రీనివాస్, హనుమంతు, హుస్సేన్, రవీందర్, రవి పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపీపీ

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ అన్నారు. మండల కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలపై మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ రమేష్ బాబుతో కలిసి దశాబ్ది ఉత్సవాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జూన్ 2నుంచి 21రోజుల పాటు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను మండల వ్యాప్తంగా పకడ్బందీగా చేపట్టాలన్నారు. జూన్ 2న తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం 9గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని రైతు వేదికలకు మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలంకరణతో అందంగా అలంకరించి సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. జూన్3న తెలంగాణ రైతు దినోత్సవం, జూన్ 4న సురక్షా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 21 రోజుల పాటు ప్రతీ రోజు ఒక శాఖ తరపున ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 8న ఊరూరా చెరువుల పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ విజయవంతం చేయడానికి నోడల్ అధికారులు, కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జూన్12న పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణరన్, 13నమహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా మహిళల కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మహిళలు, మహిళా అధికారులతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం నరేంద్ర కుమార్, ఏఓ కుమార్ యాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ఏఎస్సై విజయరాజు, ఎంపీఓ సత్యనారాయణ,సర్పంచ్‌లు వెనుకదాసులలక్ష్మి, సలీ దండి మంజుల, ధరావత్ రాజేందర్, గుగులోత్ పటేల్ నాయక్, ధరావత్ భీమా, ఎంపీటీసీసభ్యులు ఎదనూరిశ్రీనివాస్, బానోత్ రవీందర్, వైద్యాధికారులు మహేష్, జ్వలిత, ఏఈఓలు మానస, యశస్విని, కాటమరాజు, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత రెడ్డి,ఐబీ ఏఈ స్వాతి, సీసీపద్మ, సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన ధర్నా చేపట్టిన టిపిసిసి మెంబర్ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్.ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి రాచకొండ రఘు. మండల నాయకులు ఈదునూరి సాయికష్ణ కుసుమ చెన్నకేశవులు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి లవుదియా తిరుమల్ బండి శివకుమార్ యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి సింగం ప్రశాంత్ పోలిశెట్టి భాను కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని నారాయణపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గంట స్వప్న పోస్టల్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను, వరంగల్ పోస్టల్ సూపరిండెంట్ నరసింహారావు మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు.ఉమ్మడి వరంగల్ పోస్టల్ సబ్ డివిజన్ లో పిఎల్ఐసి, ఆర్పిఎల్ఐసి పాలసీలు చేర్పించడంలో స్వప్న ఉత్తమ కృషి చేసినందుకు ఆమెకు సర్టిఫికెట్ అందించి,సన్మానించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల సేవలు చాలా అవసరమని, ప్రతి ఉద్యోగి ముందంజలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వరప్రసాద్, ఐపీఓ సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని బల్దియ మేయర్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర హజ్‌కమిటీ,హజ్‌సొసైటీ, వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ వరంగల్ సహకారంతో అబ్బాస్ ఫంక్షన్‌హాల్లో హజ్ యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, వాక్సినేషన్ కేంద్రాన్ని నగర మేయర్ గుండుసుధారాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులకువాక్సినేషన్ వేశారు. హజ్ యాత్రికులను పూలమాలతో సత్కరించి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.సౌదీ అరేబియా ఆదేశించిన సాధారణ టీకాలు తీసుకోవడానికి నమోదు చేసుకొన్న యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో టీకాలు వేయడం, ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ శిబిరంలో వరంగల్, భూపాలపల్లి జిల్లాలకు సంబం ధించిన సుమారు 100 మందికి టీకాలు వేయడం, ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగిందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా షమీం మసూద్ కార్పొరేటర్లు పుర్కాన్, బస్వరాజు కుమారస్వామి, జిల్లా ఇమ్మునైజాషన్ అధికారి డాక్టర్ మధుసూదన్, రాష్ట్ర హజ్ కమిటీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ ఉల్ హక్, వరంగల్ జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు ఘాజీ సర్వర్ మోహియుద్దీన్, దర్గాపీఠాధిపతులు ఖుస్రో పాషా, నవిద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతను వదలని వాన - కొనుగోలుకు మిల్లర్లు విముఖత



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని అకాల వర్షాలకు రైతులు నిండా మునిగిపోయారు. వరుణదేవా ఇకనైనా కరుణా లేదా అనే విధంగా అన్నదాతను దారుణంగా దెబ్బతీసింది అయినా ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు పైగా పండించిన పంటను కొనుగోలు చేయడంలో నిస్వార్థపూరిత దోపిడీ రాజకీయాలకు తెరలేపింది. గతంలో రైతులధాన్యాన్ని దళారులు నేరుగా కొనేవారు పెద్దగా ఇబ్బందులు ఉండేవికావు. వర్షాలు పూర్తయిన పంటను ఎంతో కొంతకు అమ్ముకునేవారు. నేడు ఐకెపి, పిఎసిఎస్‌ల ద్వారా ప్రభుత్వమే ఆన్లైన్లో ఉంటుందని చెబుతున్న ప్రభుత్వం రైతులను కష్టాలపాలు చేస్తుంది, ఉదయం కురిసిన వర్షంతో రైతన్నలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మండల పరిధిలోని బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కురిసిన అకాల వర్షానికి రైతులు తమ ధాన్యం తడవకుండా జాగ్రత్తపడ్డారు. అయినా సగనిపైగా దాన్ని తడిసింది, మధ్యాహ్నం నుండి ఎండరావడంతో రైతులు ఊపిరి పీలుచుకొని తడిసిన ధాన్యా న్ని కళ్ళల్లో ఆరబెట్టుకుంటున్నారు. ఎప్పుడు వడగండ్ల వర్షాలు పడతాయో తెలియక రైతన్నకు కుదేలవుతున్నాడు. కళ్ళల్లోనే పరదాల మాటున ధాన్యాన్ని కాపాడుకుంటున్న పరిస్థితి ఇలానే ఉంటే కళ్ళల్లోనే ధాన్యం తడిసే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టినంత సమయం కూడా ఇవ్వకుండా ఉదయం ఆరు గంటల నుండి ఆకాశం మేఘావతం అయింది ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు ఉరుకుల పరుగులు మొదలు పెట్టారు. ప్రస్తుతం కురిసన వడగళ్ల వర్షానికి హమాలీలు కాంటలు పెట్టే పరిస్థితి లేకుండా పోతుందని ఊహించుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మూడు రోజులు వడ్డేపల్లి రైల్వే గేట్ మూసివేత

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని వడ్డేపల్లి వద్ద గల రైల్వే గేట్ నంబర్ 1ఈ రైల్వే గేట్ నేటి నుండి జూన్ 2 వరకు మూడు రోజులు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే గేట్ మరమ్మతుల కారణంగా నేటి నుండి జూన్ 2 వరకు 3 రోజులపాటు రైల్వే గేటు మరమ్మతులు జరుగుతున్నాయి.రైల్వే గేటు మీద ప్రయాణాలు సాగించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లాలని,జూన్ 3 నుండి రైల్వే గేటు మీదుగా రాకపోకలు సాగించడం జరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రానికి చెందిన దుప్పటి శ్యామేలు గుండెపోటుతో మృతి చెందగా సర్పంచ్ ఊర రవీందర్ రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దుప్పటి మొగిలి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎర్రబెల్లి స్వర్ణ నేడు వరంగల్‌లోని అబ్బాస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, మండల, బ్లాక్, గ్రామస్థాయి, అను బంధ సంఘాల అధ్యక్షులు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు అధికసంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పిలుపునిచ్చారు.

ముమ్మరంగా పద్మశాలీల సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం పెంచికలపేటలో తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, రాష్ట్ర కార్యదర్శి తవుటం రవీందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీ కుల బాంధవులు అందరికీ కేవలం రూ.10వేల చొప్పున ,అందరికీ సభ్య త్వం ఇవ్వబడుచున్నదని తెలిపారు. పద్మశాలీ సంఘాల పేరుతో కేవలం వ్యాపార ధోరణితో ఒక్కో సభ్యత్వానికి రూ.100ల చొప్పున మొదలుకొని రూ.1000ల వరకు సభ్యత్వ ఫీజు కింద కొందరు వసూలు చేస్తున్నారని, అటువంటి వ్యాపార సంస్థలకు సభ్యత్వాలు చేయరాదని, ఒకవేళ చేసిన సభ్యత్వ రుసుములు తిరిగి వాపసు తీసుకోవాలని పద్మశాలి కుల బాంధవులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెంచికల పేట పద్మశాలి సంఘం నాయకులు చందా మొగిలి, దాసరి ప్రభాకర్, ఇప్పలపల్లి రవీందర్, దాసరి బిక్షపతి, ఇప్పలపల్లి రమేష్, దాసరి రవీందర్, దాసరి నవీన్, దాసరి సుధాకర్, దాసరి వేణు, ఇప్పలపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గం మొద్దునిద్రతో ప్రజల అవస్థలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం మొద్దు నిద్రతో వర్షాకాలం ప్రారంభంలోనే నగర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజెపి నాయకులు అన్నారు. మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి 21వ డివిజన్‌లో ఉప్పొంగిన ప్రధాన నాలాలను బీజెపి సీనియర్ నాయకులు కుసుమ సతీష్, సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ డివిజన్ లో ఉన్నా అనేక మురికి కాలువలు చిన్నపాటి వర్షానికి కాలువలు ఉప్పొంగి అందులోని చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జి డబ్ల్యూ ఎం సి పాలకవర్గ నిర్లక్ష్యం వల్లే ఈదుస్థితి నేలకొందని ఆగ్రహంవ్యక్తం చేశారు. వర్షాకాలానికి నెల రోజుల ముందుగానే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేస్తే ఈపరిస్థితి ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా వరదలపై మున్సిపల్ కౌన్సిల్ సమీక్ష సమావేశం నిర్వహించి, మేయర్ పర్యవేక్షణలో పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజెపి నాయకులు పోలెపాక మార్టిన్ లూథర్, బైరి మురళీకష్ణ, అపురూప రజనీష్, చింతం రాజు, దర్గపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



అకాల వర్షంతో తడిసి ముద్దయిన వరి ధాన్యం, మక్కలు







నవతెలంగాణ-శాయంపేట

రైతులు ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పంటలు సాగుచేసి పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే గన్నీ సంచుల, రవాణా కొరతతో కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం, మక్కలుపేరుకుపోయాయి. మంగళవారం తెల్లవారుజామున వీచినగాలికి టార్పాలిన్ కవర్లు ఎగిరిపోవడం, తర్వాత కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. అకాల వర్షంతో అన్నదాత అతలాకుతలం కాగా, రైతుల కళ్ళల్లో దైన్యం కనిపిస్తుంది. మండల పరిధిలోని గ్రామాల్లో 13 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అనుకూలమైన రైతులకు, బంధువులకు ముందుగా గన్నీ సంచులు ఇస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. గన్నీ సంచులు అందజేసినా రవాణా సకాలంలో కాకపోవడంతో 1000 బస్తాల వరకు తూకం వేసి మిన్నకుంటున్నారు. లారీ రవాణా జరిగితేనే మరలా తూకం వేస్తున్నారు. లారీల కొరతతో కొనుగోలు కేంద్రాలలో వేల సంఖ్యలో ధాన్యం బస్తాలు నిల్వలు పేరుకు పోయాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం వీచిన గాలి దుమారానికి, భారీ వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది. దీంతో రైతులు గత్యంతరం లేక ధాన్యం సంచుల చుట్టూ నీరు జాలు వారకుండా మట్టితో కట్టలు కట్టి, నీటిని ఎత్తి పారబోశారు. రవాణా కొరత ఏర్పడుతుందని ఇటీవల ప్రగతి సింగారంలో రైతులు కొనుగోలు కేంద్రంలోని వరి ధాన్యానికి నిప్పు పెట్టినిరసన తెలియజేశారు. అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం కానరావడం లేదు. ముందస్తు వర్షాలు కురుస్తుండడంతో అన్నదాతలు కుదేలవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తూకం వేసిన ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయిన బస్తాలు

గ్రామాల్లో ధాన్యం ఎగుమతిని పట్టించుకోని

అధికారులు, ప్రజాప్రతినిధులు

పర్వతగిరి : మండల కేంద్రంలో మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి మార్కెట్ యార్డులో ఐకెపి కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం తడిసి ముద్దఅయింది. గత వారం రోజుల నుండి కాంటాలు జరగకపోవడంతో కురిసినవర్షానికి తమ ధాన్యం తడిసిపోయిందని రైతులు విలపించారు. ఇప్పటికైనా అధికారులు,ప్రభుత్వం వెంటనే స్పం దించి ధాన్యం కాంటాలయ్యేలాచర్యలు తీసుకో వాలని కోరారు.

దామెర : మండలంలో మంగళవారం ఉదయం ఈదురు గాలితో కూడిన భారీ వర్షం పడడంతో మండలంలోని రైతు పొలాల వద్ద మొక్కజొన్న, వరి ధాన్యం రాశులు తడిసి ముద్దయినాయి .కొనుగోలు కేంద్రాలైన సింగరాజుపల్లి, పసరగొండ కేంద్రాలలో ధాన్యం రాశులు తడిసి నీరు పాలై రైతులు అకాల వర్షాల వల్ల నష్టపోతూ ఉన్నామని వాపోతున్నారు.

నడికుడ : మండలంలోని ధర్మారం, నర్సక్కపల్లి, నడికూడ, కౌకొండ, సర్వాపూర్, రామకృష్ణాపూర్, నర్సక్కపల్లి గ్రామాల్లోని రైతులు అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టంచేసి పండించిన పంట వడగండ్ల వానతో నష్టపోయి ఏమితోచని పరిస్థితిలో రైతులు ఉంటే వారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఎంతోకొంత చేతికొచ్చిన పంట తడిసి ముద్ద కావడంతో ఏం చేయాలోతోచని పరిస్థితిలో రైతులు ఆందోళన పడుతున్నారు. రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ పరదాలు కూడ సమయానికి అందకరైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షానికి తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర పెట్టి రైతులను ఆదుకోవాలని రైతులు కోరారు. వర్షానికి నష్ట పోయిన రైతుల పంటకు మద్దతుధర పెట్టి రైతులను ఆదుకోవాలని కోరారు.

పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలి : తహశీల్దార్





నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలని తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపురం గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.. పౌరులు తమ హక్కులను ఏ విధంగా వినియోగించుకోవాలి అనేదానిపై వివరించారు. ప్రాథమిక హక్కులు, విధులు తదితరఅంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. హక్కులతోపాటు, విధులను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు, ఏఓ వీరభద్రం, ఆర్ఐ చంద్రమోహన్, ఉప సర్పంచ్ యాకయ్య, మాజీ సర్పంచ్ యాకయ్య, వార్డు మెంబర్ పెంటమ్మా, గాదె ముత్తయ్య, మెడ వెంకన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు : విద్యద్వారానే పౌరహక్కులు కాపాడుకోగలం .సమాజంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛ,సమానత్వం, సోదరభావంతో భాద్యతగా మెలగాలి. రాజ్యాంగ బద్ధంగా దేశంలోని పౌరులకు రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవలెనన్న రాజ్యాంగం పై అవగాహన అవసరమని, విద్యద్వారానే అది సాధ్యమని ప్రతిఒక్కరు రాజ్యాంగంపై జరిగే అవగాహన కార్యక్రమాలకు హాజరై లేదా రాజ్యాంగం చదువుకొని అవగాహన కల్పించుకుని పౌరహక్కులు సాదించుకునేలా సమాజంలోని ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వేలేరు తహశీల్దార్ దేవులపల్లి సమ్మయ్య మంగళవారం మండలంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో అన్నారు. మండలంలోని బండతండా, చింతల తండా, గొల్లకిష్టంపల్లి తదితర గ్రామాల్లో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్థానిక స్వపరిపాలనలో బాగమే తండాలు గ్రామపంచాయితీలుగా ఏర్పడటం, గ్రామపంచాయితీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రణాళిక సంఘం నుండి నిధులు వస్తాయని అట్టి నిధులు పౌరహక్కుల సాధనకు ఉపయోగపడతాయని అన్నారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా ప్రతిఒక్కరు చొరవ చూపాలన్నారు.

చదువుద్వారానే ఇవన్ని సాధ్యమని. పౌరహక్కుల అవగాహన కార్యక్రమాలలో ప్రతిఒక్కరు బాగస్వామ్యం అయినప్పుడే పౌరహక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. అనంతరం ప్రజలచే పౌరహక్కుల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సర్పంచులు మాలోతు సంపత్ , రాంచందర్, సందెల పరమేశ్వరి, ఆర్ఐ సమ్మయ్య, మండల గ్రామాల అధికారులు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు పాల్గొన్నారు.

కూల్చివేతలో నా ప్రమేయం లేదు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలో డివైడర్ తో కూడిన ఫోర్ లైన్ రహదారి నిర్మాణ పనులను రెండు నెలలుగా చేపడుతూ కాంట్రాక్టర్, సూపర్వైజర్ ఇష్టానుసారంగా బస్టాండ్ కూల్చివేసి గ్రామ సర్పంచి పాలకవర్గ సభ్యులు తీర్మానం మేరకు కూల్చామని కాంట్రాక్టర్ చెప్పినట్లు 'నవతెలంగాణ'లో పత్రికలో వచ్చిన వార్తపై పాలకవర్గానిగాని కూల్చివేతకు నా ప్రమేయమే లేదని సర్పంచ్ కుండే మల్లయ్య తెలిపారు. మంగళవారం కూలిపోయిన ఆర్టీసీ బస్టాండ్ ను గ్రామపంచాయతీ పాలకవర్గంతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్ వే లైన్ కాంట్రాక్టర్, సూపర్వైజర్ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తూ అడ్డు అదుపు లేకుండా ఆర్టీసీ బస్టాండ్‌ను మా ప్రమేయం లేకుండా కాంట్రాక్టర్ కూల్చివేసి గ్రామపంచాయతీ సర్పంచ్‌పేరు చెప్పడం సమంజసమే కాదని కాంట్రాక్టర్‌పై చట్టరీత చర్యలు తీసుకొని బస్టాండ్ ను పునర్ నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్పంచ్ ఆర్టీసీ బస్టాండ్ కూలగొట్టిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సందర్శించిన వారిలో వార్డు మెంబర్లు శ్రీధర్ రెడ్డి, రసమల్ల సతీష్, బండి ఉపేందర్, గుడిశాల సురేందర్, నాయకులు జున్ను తులమహేందర్‌రెడ్డి, గట్ల రాంబాబు ,రాజు, అల్లాడి భాస్కర్, ముదురుకోళ్ల సారంగపాణి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టేసిన బీఆర్ఎస్

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఊరికో బెడ్‌రూం రాలేదు కానీ, ఊరికి 20బెల్టు షాపులు వచ్చాయని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి అన్నారు. పల్లెపల్లెకు ప్రవీణన్న.. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం ప్రవీన్‌రెడ్డి మండలంలోని చింతలపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద వాళ్లకు డబుల్ బెడ్ రూం ఇస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ఊరికొక ఉద్యోగం, ఒక డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు కానీ, ఊరికి 20 బెల్టు షాపులను మాత్రం తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ పల్లెల్లో మద్యం ఏరులై పారుతుందని, దీంతో యువత పెడ దారి పడుతుందని అన్నారు. ప్రభుత్వం లేక లేక ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేయగా, పేపర్ లీకేజీ లతో యువత రోడ్డున పడిందని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మభ్య పెట్టి కేసీఆర్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుకినె సంతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉసకోయిల రాఘవులు, ఎంపీటీసీ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, గ్రామ అధ్యక్షులు అడ్డూరి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్,అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, సర్పంచ్‌లు చల్ల మల్లారెడ్డి, చల్ల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హింగే సంతాజీ, మాజీ పిసిసి సభ్యులు చిట్టంపల్లి అయిలయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట ఆంజనేయ స్వామి దేవాలయంలో కాజీపేట మెయిన్ రోడ్డు నందు గల రవి పాన్‌షాప్ యజమాని రమేష్ లీలావతి ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు చంద్రయ్యకు రూ.50 లక్షలు చెల్లించాలి

నవతెలంగాణ-నడికూడ

కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంతో మృతిచెందిన పేరబోయిన చంద్రయ్య కుటుంబానికి రూ.50లక్షల బీమా చెల్లించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం నడికుడ మండలంలోని కంఠాత్మకూరు చెందిన పేరబోయిన చంద్రయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి. జయంతిలాల్, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నడికూడా ప్రధాన కార్యదర్శి బోనాల కోటేశ్వర్, ఎరుకల దివాకర్, పరకాల ఇన్చార్జి మేకల రాజావీరు, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, బలభద్ర రాజు, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మైలారంలో ఘనంగా గ్రామ ఉత్సవాల సంబరాలు



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని మైలారం గ్రామంలో శ్రీ సీతాసుందర రామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ సీతా రామచంద్ర, శ్రీరుద్ర నందీశ్వర, నవగ్రహ, పాండురంగ పునఃప్రతిష్ఠా, శిలా ధ్వజస్తంభ మహాప్రతిష్ఠా మహాకుంభాబిషేక మహోత్సవ ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. మంగళవారం స్వాగతతోరణ కార్యక్రమం సందర్భంగా అయోధ్య నుంచి మట్టి గ్రామానికి తరలిస్తుండగా గ్రామపొలిమేర నుండి ఆలయం వరకు గ్రామ పెద్దలు, మహిళాలు, యువత, భారీ ఎత్తున డప్పు చప్పులు, సన్నాయి మేళ్ళం, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ, జెడ్పీటీసీ రంగుకుమార్, సర్పంచ్ సుమతియాదవరెడ్డి, ఎంపీటీసీ గడిపెల్లి వెంకన్న, ఉపసర్పంచ్ సారయ్య, బొమ్మినేని రంగారెడ్డి, బొమ్మినేని బుచ్చిరెడ్డి, పరుపాటి యాదవ రెడ్డి, ఉప్పుగలరంగయ్య, గూడెల్లి వెంకటయ్య, బొమ్మనేని పాపిరెడ్డి, గబ్బెట బాబు, పట్టపురం బిక్షపతి, కనుకుంట్ల అంజయ్య, గాడిపెల్లి రాజు పాల్గొన్నారు.

పట్టణంలో రెండు ఇళ్లలో చోరీ



నవతెలంగాణ-నర్సంపేట

రెండు ఇండ్లలో దొంగలు పడి నగదు, ఆభరణాలను అపహరించిన సంఘటన చోటుచేసుకొంది.బాధితులకథనం ప్రకారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డు ఎంఏఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఇర్ప సారయ్య, కల్తి సాంబయ్య అనే ఇద్దరి ఇండ్లల్లో మంగళవారం రాత్రి దొంగలు పడ్డారు. సారయ్య, సాంబయ్య అనే ఇద్దరు కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లారు. దీనిని గుర్తించిన దొంగలు తాళాలు పగలకొట్టి ఇంట్లో చొరబడ్డారు.ఈ సంఘటనలో సారయ్య ఇంట్లో రూ.1.50లక్షల నగదు, 24 తులాలు వెండి ఇతర ఆభరణాలు అపహరణకు గురికాగా, సాంబయ్య ఇంట్లో 2 కిలోల వెండి, 10 తులాల బంగారం, ఒక ట్యాబ్‌ను దొంగలు మాయం చేశారు.ఈ సంఘటనపై చుట్టు పక్కల వారు బాధితులకు సమాచారం ఇవ్వగా వారు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డీసీపీ పీ.కరుణాకర్, ఏసీపీ సంపత్‌రావు, సీఐ పులి రమేష్ చేరుకొని ఇండ్లను సందర్శించి విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. వేసవిలో ఇంటి యజమా నులు విలువైన వస్తువులు ఇంట్లోనే ఉంచి ఊరికి వెళ్లొద్దని డీసీపీ కరుణాకర్ అన్నారు. ఆరుబయట నిద్రించడం, ఊరికెళ్లే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేసును త్వరితగతిన చేధించాలని, రాత్రి వేళల్లో బంధో బస్తు చర్యలు చేపట్టాలని సీఐ రమేష్‌ను ఆదేశించారు.

తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి

ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్



నవతెలంగాణ-ఖానాపురం

అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం దిగుమతి చేసుకోవాలని రైస్ మిల్లర్ల యాజమాన్యానికి ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్ సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దు అని వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం సబ్‌మార్కెట్‌యార్డ్‌లోని గోదాంలో శ్రీనివాస పారాబాయిల్డ్ మిల్లు దిగుమతులను పరిశీలించారు. మార్కెట్లో హమాలీల కొరత ఉండడంతో ధాన్యం దిగుమతి ఆలస్యమవుతుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పనిచేస్తున్న హమాలీలను మార్కెట్ యార్డులో సర్దుబాటు చేస్తూ ధాన్యం దిగుబతులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దిగుమతులు ఆలస్యం కాకుండా త్వరితగతినపూర్తి చేయాలని సివిల్ సప్లై అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, కీర్యతండా సర్పంచ్ హట్యనాయక్, సొసైటీ డైరెక్టర్ మేకల కుమారస్వామి, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, పార్టీ నాయకులు మద్రి రామస్వామి, సొసైటీ సిబ్బంది మేర్గు రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాకలో వర్కాల ఎల్లస్వామికి చెందిన రెండు పాడి గేదెలు మంగళవారం కరెంట్ షాక్‌తో మతి చెందాయి. తన ఇంటి ఎదురుగా ఉన్న ఖాళీ ప్లేస్ లో రోజులాగే గేదెలను కట్టేశాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కురిసిన వర్షానికి పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్ స్తంభానికి ఉన్న సపోర్ట్ వైర్ షార్ట్ సర్క్యూట్ వలన గేదెలు మతి చెందాయి. రెండు గేదెలు రూ.1.50 లక్షలు విలువ ఉంటాయని బాధితుడు విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం తరపున తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

పిడుగుపాటుతో...

ఐనవోలు : ముల్కలగూడెంలో హెండిగ కొమురయ్య అనే రైతుకి చెందిన రెండుఎద్దులు పిడుగుపడి మంగళవారం మృతిచెందాయి.

రాయపర్తి : మండలంలో మంగళవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడడంతో కొలనుపల్లి గ్రామానికి చెందిన రైతు వంగల ఎల్లయ్యకు చెందిన గేదెపై పిడుగు పడి మతి చెందింది. దాంతో రూ.లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. గేదెను కోల్పోయిన నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

మిల్లర్లు, నిర్వాహకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రైతులను మోసం చేస్తున్న మిల్లర్లు నిర్వాహకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న, వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఈ క్రమంలో ఆయన మార్కెట్ సందర్శించి మాట్లాడుతూ వరిధాన్యం, మొక్కజొన్న గత 20 రోజులుగా రాశులుగా ఉన్న పట్టించుకోని అధికారులు తాలు, తేమతో పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లు, మార్కెటింగ్‌శాఖ, ఐకేపీ సెంటర్ నిర్వాహకులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్య తీసుకుని రైతులను న్యాయం చేయాలన్నారు. ఓ వైపు రైతులు అల్లాడుతుంటే మరో వైపు అధికారపార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఆత్మీయ సమ్మేళనాల్లో విందులు, వినోదాలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. వీరికి తెలంగాణ రాష్ట్రప్రజలు త్వరలోనే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలో వచ్చిన వెంటనే రూ.2500 మద్దతు ప్రకటించి రైతులకు పరిహారం అందేలా కషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

రైతు వేదికను పరిశీలించిన ఎంపీడీవో



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగా రంలోని రైతు వేదికను మంగళవా రం ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సందర్శించి పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3న రై తు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయడంతో రైతు వేదికను సందర్శించి కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి పాల్గొన్నారు.

గీత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం గౌడ్



నవతెలంగాణ-పర్వతగిరి

కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం గడువు పెంచాలని కోరుతూ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతం మంగళవారం వరంగల్‌లో జిల్లా ఆబ్కారీ సూపరిండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గీతా బీమా పథకమును గీత కార్మికులు ప్రమాదవశాత్తు తాడిచెట్టుపై నుండి పడిన లేదా మరణించిన గీతా బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వబడుతుందని చెప్పారు. ఇట్టి పథకం కోసమై లబ్ధిదారులు తమకు సంబంధించిన ఆధారాలు ఇవ్వవలసిన గడువు ఈ నెల 31తో ముగుస్తుందన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల సకాలంలో సమాచారం సేకరించినందువల్ల జూన్ 15వరకు గడువు ఇవ్వాల్సిందిగా అబ్కారి సుపరిండెంట్‌ను తమ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్,జిల్లా గౌడసంఘం నాయకులు రంగు కుమార్, పిఎసిఎస్ వంగపాడు చైర్మన్ మెరుగు రాజేష్, తెలంగాణగౌడ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో అధికారుల కుమ్మక్కు : జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

రైస్ మిల్లర్లతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సివిల్ సప్లై డిఎం, డిఎస్ఓ కుమ్మక్కై రైతులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు మండిపడ్డారు. మండలంలోని ప్రగతి సింగారంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం వద్దరైతులతో కలిసి ఆయన బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎస్ఆర్ మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగళ్ల వానలతో తడిసిన వరిధాన్యాన్ని చివరి గింజ వరకు తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిసి ముద్దయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రైస్ మిల్లర్లు, సివిల్ సప్లై డిఎం, డిఎస్ఓలు కుమ్మక్కై తడిసిన ధాన్యాన్ని తరుగు పేరుతో ఎక్కువ తూకం వేస్తూ రైతును నిలువు దోపిడికి గురి చేస్తున్నారని మండిపడ్డారు. తడిసినధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,నాయకులు నిమ్మల రమేష్, చిందం రవి, వడ్డేపల్లి శ్రీనివాస్, చింతల రవిపాల్, మారపల్లి కట్టయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులకు...
లక్ష రూపాయలు ఇవ్వడం హర్షనీయం

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం చేతి వృత్తులనే నమ్మి బ్రతుకే వారిని ప్రోత్సాహిస్తు వారి జీవనోపాదికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం ఇస్తామనడం శుభ శూచికమని, ఈ లక్ష రూపాయల చెక్కులని పూర్తి సబ్సిడీతో స్వయంగా లబ్ధిదారులకే ఇవ్వాలని కోరుతున్నామని నాయిబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలుకంటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. నూతన సచివాలయంలో కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అసలు సమాజంలో కీలకమైనది నాయిబ్రాహ్మణుల కులవత్తేనని, మా ఆడపడుచులు పురుడు పోయడం, పసి పిల్లలకు బాలింతలకు సేవలు చేయడం ఇలా ప్రతి మనిషి పుట్టినప్పటి నుండి మొదలు చివరికి చనిపోయాక కూడా కర్మ క్షవరాల వరకు సమాజానికి మేము సేవ చేసే కులంవారమని ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసుకునేందుకు మేము సైతం రాష్ట్రం మొత్తం ఉద్యమంలో పాల్గొన్నామని మా త్యాగలను స్వయంగా గ్రహించిన సీఎం కేసీఆర్ నాయిలను గుర్తించి ఈనిర్ణయం తీసుకున్నందుకు జిల్లా, రాష్ట్ర నాయిబ్రాహ్మణుల తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్మెంట్ కాన్ఫరెన్స్‌కు హర్షిత

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఇంటర్నేషనల్ స్పేస్ డెవలప్మెంట్ కాన్ఫరెన్స్‌కు మండల కేంద్రానికి చెందిన తంగళ్ళపల్లి హర్షిత ఎన్నికైనట్లు ప్రోగ్రాం డైరెక్టర్ స్టీవెన్ అక్కర్లే తెలిపారు. మంగళవారం జరిగే కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో పదవ తరగతి చదువుతున్న హర్షిత పాల్గొన్నట్లు తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట



మృతుల కుటుంబాలను పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని రమణ మంగళవారం పరామర్శించారు. ఈసందర్భంగా మంచాల యశోద రాజపేట యాదాద్రి జిల్లా దశదినకర్మకు హాజరై వారి కుమారులైన మంచాల రాములు,రాజులను పరామర్శించిన జనగామా జిల్లా పెరికకుల అధ్యక్షుడు ముత్తినేని వెంకట రమణ జనగామ జిల్లా పెరిక సంఘం చీఫ్ గెస్ట్ శ్రీరామ్ శ్రీనివాస్ తమ్ముడైన శ్రీరామ్‌వేణుగోపాల్ దశదినఖర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరి వెంట జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి సందెల బాల సిద్ధులు రాష్ట్ర నాయకులు తదితరులు ఉన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషన్ పై విచారణ జరిపించాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహిళా రెజ్లర్లను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీజేపీ ఎంపీ (రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు)బ్రిజ్ భూషణ్ పై తక్షణమే విచారణ జరిపి మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ కడు పేదరికాన్ని అనుభవించి ఎన్నో కష్ట నష్టాలను ఓర్చుకుని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై కనీసం మహిళలు అని కూడా చూడకుండా వారిపై ఢిల్లీ పోలీసులు రోడ్లమీద ఈడ్చుకెళ్లడం సభ్యసమాజం తలదించుకునే పరిణామం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి ఎంపీ బ్రిజ్ భూషణ్ పై కనీసం విచారణ జరిపించకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్షానికి పరాకాష్ట అని అన్నారు. తక్షణమే ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను ఎంపీ పదవి నుండి తొలగించి మహిళా రెజ్లర్ల సమస్యలు పరిష్కరిస్తూ వారి హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

వినియోగదారులను మోసం చేస్తే చర్యలు తప్పవు
తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు



వినియోగదారులను తునికలు, కొలతలు తదితర విషయాల్లో మోసం చేస్తే చర్యలు తప్పవని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని రిలయన్స్ మార్ట్, బేకరీలు, ఎలక్ట్రానిక్, ఫర్టిలైజర్స్, శానిటరీ షాపులలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఇన్చార్జి వింజమూరి సుధాకర్‌తో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులను వివిధ షాపుల నిర్వాహకులు మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని షాపులను సీజ్ చేస్తామన్నారు. సాయి అయ్యంగార్ బేకరీ, రాందేవ్, మహాదేవ్ ఎలక్ట్రికల్ షాపులలో గడువు ముగిసిన వస్తువులను అమ్మడంతో వారికి 20 వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. వ్యాపారులు కాలం చెల్లిన వస్తువులను అమ్మకూడదని హెచ్చరించారు.

ఆకాల వర్షంతో నిల్వ చేసిన వరి ధాన్యం నీటి పాలు

నవతెలంగాణ -గార్ల



మండలంలో మంగళవారం ఉదయం ఆకాల వర్షం కారణంగా మండలంలో పలు సెంటర్‌లలో ఉన్న వరి ధాన్యం బస్తాలు వరద నీటి పాలయ్యాయి. రాంపురం గ్రామంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు పెట్టిన వరి ధాన్యం బస్తాలు వరదనీటి పాలయ్యాయి. గత వారం రోజుల క్రితం వరి ధాన్యాన్ని కాంటాలు పెట్టినప్పటికీ వరి ధాన్యం బస్తాలు తరలించకుండా సంబంధిత అధికారులు ఆలస్యం చేయడం వలన వరి ధాన్యంతో కొనుగోలు కేంద్రంలో నిల్వ చేసిన ధాన్యం బస్తాలు తడిసిపొయ్యాయని భాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన వరి ధాన్యానికి ఏలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తాం : సర్పంచ్‌లు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మంత్రి దయాకర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు పై అసత్య ఆరోపణలు చేసిన ముత్తినేని సోమేశ్వరరావుకి బుద్ధి చెబుతామని సోమవారం సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, జన్మస్థానపురం సర్పంచ్ జూపూడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తులుగా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రైతులకు సేవ చేస్తున్నారని, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను నాణ్యత లేకుండా పండడంతో మిల్లుల వ్యాపారస్తులు అవుట్ పుట్ రాదని ధాన్యం దిగుమతి చేసుకోవడానికి నిరాకరించడంతో వారిని ఒప్పించి దిగుమతి అయ్యే వధంగా రైతులకు న్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అటువంటి అసత్య ఆరోపణలు మానుకోవాలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నలుగురిని వెంటేసుకొని దుకాణం పెట్టి వసుళ్లకు పాల్పడే నువ్వు రైతుల కొరకు రైతుల సంక్షేమం కోసం విమర్శించడం నీ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. తొర్రూర్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడతామని లక్షల నిధులు వసూలు చేసి ఇప్పటివరకు విగ్రహాన్ని పెట్టకుండా నీ సొంత ఖర్చులకు వాడుకున్న మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. పార్టీలు మారడం... బ్లాక్ మెయిల్ చేయడం... తప్ప నీకు రైతుల గురించి ఏమి తెలుసు అని ఎద్దేవా చేశారు. నీ స్థాయిని మరిచి విమర్శలు చేస్తే నాయకుడివి కావని చేసిన ఆరోపణలో వాస్తవం లేదని తెలుసుకొని గ్రహించి మంత్రికి క్షమాపణలు చెప్పాలని లేదంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మడిపల్లి సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు రామలింగం, రైతులు మునిగేటి యాకయ్య, గాంధారి ఐలయ్య, చింతలకుంట్ల పుల్లారెడ్డి, పనికిరా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా శిభిరం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ విద్యారంగాన్ని పరి రక్షించుటకు పిఆర్‌టియు అహర్నిషలు కృషి చేస్తుందని అందులో భాగంగానే తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో గత 35 రోజులగా పదవ తరగతి విద్యారులకు ఉచిత వేసవి శిక్షణగా శిబిరం నిదర్శనం అన్నారు. మంగళవారం తొర్రూరు మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన. పదవ తరగతి ఉచితవేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి మహబూబాబాద్ డీఈవో రామారావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొర్రూరు మండల అధ్యక్షులు విప్లవ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు కూడా ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో రానించాలన్నారు. డీఈవో రాము, ఏఎంఓ బుచ్చయ్య, మంచిర్యాల అధ్యక్షులు ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో చదువు ద్వారా సాధించ లేనిది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రమేష్ నాయకులు రమేష్, రాయిపెల్లి. యాకయ్య వసుందర్, వెంకటేశ్వర్లు, నాగయ్య, వెంకన్న.నెల్లికుదురు, నర్సింహులపేట అధ్యక్షులు యుగేందర్, ఎర్ర పుర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత : ఎస్సై రాజు

నవతెలంగాణ-పెద్దవంగర

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన మండల పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని కొరిపల్లి, పెద్దవంగర గ్రామాల్లో తెల్లవారు జామున తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా సిద్దిపేట జిల్లా, జగదేవపూర్ మండలం, వట్టిపల్లి గ్రామానికి చెందిన గుగులోతు వినోద్ తన అశోక్ లేలండ్ వాహనంలో 30 వేల రూపాయల విలువ చేసే 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని హైదరాబాద్‌కు తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. రేషన్ బియ్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకుని వినోద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందవలసిన ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసినా, ఇతర ప్రాంతాలకు తరలించినా వారు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిడుగు పాటుకు ఆవు మృతి

నవతెలంగాణ-లింగాలఘనపురం



నాలుగు చోట్ల పిడుగుపడి పాడిఆవు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని నాగారం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొలుపుల ఉప్పలయ్య వేపచెట్టు కింద కట్టేసిన ఆవు పిడుగు పాటుతో మరణించిచడం జరిగింది. ఆవు మృతితో 70 వేల రూపాయలు నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరురు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



ప్రజలలో పూర్తి స్థాయిలో అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వ అధ్వర్యంలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గంగావత్ రుక్మిణీ, ప్రభుత్వ అధికారులు అవినాష్, డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్‌లు అన్నారు. మండలంలోని చిన్న కిష్టాపురం గ్రామపంచాయతీలో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ రుక్మిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి రోజు 186 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 36 మందికి రీడింగ్ గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి చూపు సమస్యతో, కంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు.అంధత్వం లేని తెలంగాణ కోసం ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్నవారిని జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలకు పంపించి తగిన శత్రచికిత్స పంపించనున్నట్లు డాక్టర్ అవినాష్ తెలిపారు. కంటి సమస్యలపై జాగ్రత్త వహించకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యులు తిరుపతి, హరికృష్ణ, గ్రామస్తులు సురేష్, శ్రీనివాస్ నాయక్, మంగిలాల్, సాయి కుమార్, ఈశ్వర్, లక్ష్మి, లక్ష్మణ్, సూపర్ వైజర్‌లు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కన్నీరు పెడుతున్న రైతులు... చిందులు వేస్తున్న నాయకులు
బేజాడి బీరప్ప జనగామ జిల్లా ఉపాధ్యక్షులు

నవతెలంగాణ-బచన్నపేట

బచన్నపేట మండలంలో 14వేల ఎకరాలపైన అకాల వర్షాల వల్ల వడగండ్ల వాన వల్ల పంట నష్టం జరిగి రైతు కుటుంబాలన్నీ కన్నీరు సమస్యల వలయంలో చిక్కుకొని రోధిస్తుంటే ఈ నియోజకవర్గ శాసన సభ్యుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతిరోజు ఆత్మీయ సమ్మేళనాల పేర్లతో కాలం గుపుతున్నారని, బచ్చన్నపేట ప్రజలు గమనిస్తున్నారని జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు సోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్టం జరిగి రెండు నెలలు అవుతున్న పంట నష్టపరిహారాన్ని ప్రకటించి కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం చాలా బాధకరమని, బీఆర్ఎస్ పార్టీ రైతు పక్షపాతి కాదు రైతులను రాక్షసుల రూపంలో వారి రక్త మాంసాలను పిక్కతింటున్న పార్టీ అని, గడిచిన నాలుగు సంవత్సరాల నుండి రైతు రుణమాఫీ చేయకుండా రైతులకు కొత్త రుణాలు రాకుండా ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. రైతుబంధు పేరు చెబుతూ రైతులకు రావాల్సిన ఇన్ పుట్ సబ్సిడీలు ఇవ్వకుండా సబ్సిడీలతో విత్తనాలను పంపిణీ చేయకుండా పంటకు మద్దతు ధర బోనస్ ప్రకటించకుండా పంట నష్ట భీమా అమలు చేయకుండా రైతులకు కొత్త రుణాలు కల్పించకుండా రైతులను అన్ని విధాలుగా నడ్డి విరిచే ప్రయత్నం చేస్తుందని, పాలాభిషేకాలకు మాత్రమే పరిమితమైన జనగామ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దొంతుల చంద్రమౌళి, దబ్బగుంటపల్లి సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోతుల వెంకటేష్, బుత్ అధ్యక్షులు జలంధర్, భాస్కర్, సీనియర్ నాయకులు గూడెపు కనకయ్య, రావుల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలో ఇటీవలే మరణించిన రత్నపురం యాకయ్య కుటుంబాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందించినట్లు కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు తెలిపారు. మృతి చెందిన యాకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం నింపే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయనమృతి గ్రామానికి తీరనిలోటన్నారు. మృతి చెందిన కుటుంబాలలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య, కిసాన్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్,ఓబీసీ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు బత్తిని అనిత మల్లయ్య, హెచ్.రంగస్వామి, పులి శ్రీనివాసు, సీనియర్ నాయకులు గడ్డం అరుణ్ కుమార్, సట్ల యాకయ్య, ఆకుల కొమురెల్లి, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు హెచ్.మల్లేష్, ఆకుల నాగన్న, వరిపెల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఎండికి వినతి

నవతెలంగాణ-గణపురం



కాకతీయ థర్మల్ విద్యుత్తు కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం జన్కో సీఎండి ప్రభాకర్ రావుకు వినతిపత్రం అందించారు. విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల కాలనీలో పలు సమస్యలు ఉన్నా యని వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు సంతోష్. తిరుపతి. రాజ్ కుమార్. రాజు, వంశీ, శంకరయ్య, భాస్కర్, ఆనంద్. బాబు, శ్రీధర్ లింగనాయక్, ప్రమీల, శకుంతల, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ జిల్లాలో ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె సోమవారం 44వ రోజు కొనసాగింది. వీఓఏలు రక్తదానం చేశారు. తమ న్యాయన డిమాండ్‌లు పరిష్కరించాలని, లేదంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, సజన్, అవినాష్, శ్రీశైలం, ప్రమీల, శిరీష, పాల్గొన్నారు.



ఘనంగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి మంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. సభ్యులు చల్లూరి మధు, ఐఎన్‌టియుసి రాష్ట కార్యదర్శి పసునాటి రాజేందర్ మాట్లాడుతూ.... నాడు తెలంగాణ రాష్ట సాధనలో భాగంగా అసెంబ్లీ లో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టి రాష్ట ఏర్పాటుకు పాటుపడిన వ్యక్తి శ్రీధర్ బాబు అన్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడానికి శ్రీధర్ బాబు కృషి మరువలేనిదని అన్నారు. మంథని ఎమ్మెల్యే, చీఫ్‌విప్, మంత్రిగా ప్రజలకు అనేక సేవలు చేసారని అన్నారు. రాబోయో రోజుల్లో శ్రీధర్ బాబు మరెన్నొ పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి పొనకంటి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షుడు బౌతు రాజేష్, పట్టణ కోశాధికారి కంచర్ల సదానందం, పట్టణ కార్యదర్శి కాగితోజు రమణాచారి, కేతిరి సుభాష్, యువజన కాంగ్రెస్ నాయకులు బుర్ర రజనీకాంత్ గౌడ్, చుంచుల మహేష్, ఉస్మాన్, రావుల శ్రీనివాస్, బౌతు రమేష్, ఐఎన్టియుసి బ్రాంచ్ కార్యదర్శి బానోత్ రాములు నాయక్, నరేష్,వెంకీ యాదవ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో తాడిచెర్ల, రుద్రారం, కొయ్యుర్, కొండంపేట గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పేదలకు పండ్లు,పాలు పంపిణీ చేశారు. ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.



మహాదేవపూర్ : మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 54వ జన్మదినం సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని చౌకిధర్ చౌరస్తాలోకాంగ్రెస్ నాయకులు మంగళవారం కేక్ కట్ చేశారు.అనంతరం మహాదేవపూర్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్, జెడ్పిటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కుదురుపల్లి సర్పంచ్ కోట సమ్మయ్య, మైనారిటి సెల్ అధ్యక్షులు అస్రార్ ఖురేషి, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాపు, కాంగ్రెస్ నాయకులు మేసినేని రవిచందర్, శివరాజు,శంకర్, తదితరులు పాల్గొన్నారు

కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో

మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభిషేకం చేశారు. అనంతరం పులిహోార ప్యాకెట్ల పంపిణీ చేశారు. శ్రీపాద చౌక్‌లో కేక్ కట్ చేయడం జరిగింది. మాజీ ఎంపీపీ బందెల సత్తమ్మ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కామెడీ శ్రీనివాస్ రెడ్డి, షేక్ జానీ,ప్రచార కమిటీ అధ్యక్షులు షకీల్, వార్డ్ సభ్యురాలు లేతకారి కవిత, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయిలక్ష్మణ్,మాచర్ల సారయ్య, గందెసిరి సత్యనారాయణ,మాచర్ల అరుణ్, హైదర్, పెండెల సంతోష్, దూది వెంకటస్వామి పాల్గొన్నారు. అదేవిధంగా రాపల్లి కోట, అన్నారం ఇతర గ్రామాలలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు కాంగ్రెస్ నాయకులుకళ్ల గట్టయ్య, తిరుపతి, నవీన్ సురేష్, రాజబాబు సమ్మయ్య, చక్రవర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాటారం : కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మంగళవారం మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్య కోసం నిరంతరం పోరాటం చేస్తున్న గొప్ప నాయకుడు శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు వేమునురి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి అంగోత్ సుగుణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచులు తెప్పల దేవేందర్ రెడ్డి, అజ్మీర రఘురాం నాయక్, అంగజాల అశోక్ కుమార్, ఎంపీటీసీ మహేశ్వరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, దుర్గం రాజబాపు, చీమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో

కాటారం మండల కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో ఏఐసీసీ సెక్రెటరీ మంథని ఎమ్మెల్యే దుద్దెల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టి మంథని ప్రజల సేవకు పరిమితమైన నాయకుడు శ్రీధర్ బాబు అని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కుంభం రమేష్ రెడ్డి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పలిమెల :పలిమెల ఎంపీపీ బుచ్చక్క ఆధ్వర్యంలో భూర్గు గూడెం గ్రామంలో ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, స్వీట్స్ పంపిణి చేశారు. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రాంమోహన్ రావు, యూత్ అధ్యక్షుడు, రాజేందర్, మాజీ ఎంపిటిసి రాజన్న, బౌత్ లింగ మూర్తి, మట్టి మల్లన్న, వాసం నరేష్, ముక్తేశ్, లంగరి రవి, మట్టి అంజి, కమ్మరి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి టౌన్ : మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. శ్రీధర్ బాబు మంత్రిగా పనిచేసినప్పుడు అనేక సేవలు అందించడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో , దూర ప్రాంతాల విద్యార్థులు చదువుకోవాలని కళాశాలను ఏర్పాటు చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అసెంబ్లీలో తెలంగాణ బిల్లును ఆమోదింపజేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసినటువంటి గొప్ప నాయకుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కొనియాడారు. ప్రేమ్, మహేష్, అనుప్, తిలక్, అఖిల్, సాయి, వీరేందర్, దేవేందర్ ,రాజు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేయాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్

నవతెలంగాణ- తాడ్వాయి



కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామాల్లో కమిటీల అధ్యక్షులను ఈనెల 17 వరకు ఎన్నుకోవాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మార్గ విజయ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకన్న, పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు జాలపు అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లచ్చు పటేల్, తాడ్వాయి సర్పంచ్ ఇరుప సునీల్ దొర, మహిళ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలిబోయిన సజన, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల ఆగడాలు అరికట్టి వెంటనే ధాన్యాన్ని తరలించాలి



కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మిల్లర్ల ఆగడాలను సిండికేట్ సిస్టంను అరికట్టి వెంటనే ధాన్యాన్ని తరలించే ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చల్వాయి గ్రామంలో తడిసి పేరుకుపోయి తోలకుండా మిగిలిపోయిన ధాన్యం బస్తాలను పరిశీలించారు అనంతరం 163 వ జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభు త్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతే రాజు అని చెప్పే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోకుండా, పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను అప్పులపాలు చేస్తున్నాయని అన్నారు. ఇప్పటికే వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదన్నారు. క్వింటాకు 10 కిలోల తరుగును విధిస్తూ రైతుల ను దోచుకుంటు న్నారని ఆరోపించారు. ములుగు జిల్లాలో వరి ధాన్యం సాగు ఎక్కువ అని తెలిసిన మిల్లులను కేటాయించకుండా, కొనుగోలు కేంద్రాల ద్వారా కొన్న ధాన్యపు బస్తాలు ఇంకా అక్కడే ఉండడంతో సరైన వసతులు లేక, అకాల వర్షాల వల్ల తడిసిపోయాయన్నారు. వాహనాలు రాక రవాణా జరగక రైతులు వాహనాలకు డబ్బులు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇసుక రవాణాకు ఉచితంగా దొరికే వాహనాలు ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి దొరక్కపోవడం విడ్డూరం అన్నారు. ములుగు లారీ అసోసియేషన్ వారు రైతన్న పరిస్థితిని అర్థం చేసుకోవాలని, వాహనాలు పెట్టి ధాన్యాన్ని తరలించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పండించిన ప్రతి గింజను మరియు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, మిల్లర్ల ఆగడాలను అరికట్టాలని, కొనుగోలు కేంద్రాలలో సరైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని, పంట నష్ట పరిహారం కల్పించాలన్నారు. లేదంటే రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని, కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని హెచ్చరించారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మండల మహిళ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

యువత అధిక సంఖ్యలో పాలొనాలి

రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కార్యక్రమంలో యువత అత్యధికంగా పాల్గొని బహుమతులను గెలుచుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని చల్వాయి గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా రాజీవ్ గాంధీ యూత్ కిస్ కార్యక్రమ కరపత్రం ఆవిష్కరించారు. ప్రియాంక గాంధీ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్పూర్తిగా రాజీవ్ గాంధీ యూత్ క్విజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారనానరు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పర్చుకొని బహుమతులు గెలుచుకోవాలని జిల్లా యువతకు పిలుపునిచ్చారు. ఆన్లైన్‌లో పేరు నమోదు కోసం 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇస్తే రిజిస్ట్రేషన్ లింక్ వస్తుందని, తద్వారా వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. చివరి తేదీ 17 అని, ఆన్లైన్ పరీక్ష 18న ఉంటుందన్నారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మొదటి నలభై మందికి బహుమతులు అందజేస్తారనానరు. ప్రతి నియోజకవర్గం నుండి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీ అందజేస్తామన్నారు.

జూన్ 3 నుంచి 8 వరకు గోదావరి యాత్ర

నవతెలంగాణ-మహదేవపూర్

జూన్ 3 నుంచి జూన్ 8 వరకు గోదావరి యాత్ర కొనసాగుతుందని, ఈ యాత్రలో భాగంగా జూన్ 6న కాళేశ్వరంలో గోదావరి హారతి కార్యక్రమం ఉంటుందని అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయవంతం చేయాలని మంగళవారం మహాదేవపూర్ మండలంలో సంబంధిత పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి హారతి యాత్ర రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకటరమణ, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బెంబేరి దేవరావు మహాదేవపూర్ బిజెపి మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ, మంథని బిజెపి నాయకులు ఎడ్ల సదాశివ్, మహాదేవపూర్ మండలం ప్రధాన కార్యదర్శి మంథని రాజేందర్, మండల ఉపాధ్యక్షుడు ఆన్ కారి రాజేందర్, బూత్ అధ్యక్షుడు బల్ల సంపత్, ఊదరి హరీష్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి : శ్రీనుబాబు


నవతెలంగాణ-మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, సీనియర్ కాగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ళ శ్రీను బాబు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొయ్యుర్ గ్రామంలో శ్రీను బాబు సమక్షంలో కుంభం మహేష్ రెడ్డి,లాకవత్ సమ్మయ్య తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారిని శ్రీనుబాబు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పేదలకు చేసిన సంక్షేమ పథలపై, రాబోయే కాలంలో యూత్ డిక్లరేషన్,మేనిఫెస్టో పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి రాజీ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,మత్స్యశాఖ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, ఉప సర్పంచ్ మమత, సింగిల్ విండో డైరెక్టర్ బొమ్మ రమేష్ రెడ్డి, పాల్గొన్నారు.

మాకు ఆహారం కావాలి ... కానీ పొగాకు కాదు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ- ములుగు





ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు అందజేసిన నినాదం మాకు ఆహారం కావాలి, పొగాకు కాదని మంగళవారం ప్రకటించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రజలకు పలు సూచనలు చేశారు. నేడు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల 40 శాతం అసంక్రమిత వ్యాధులు వస్తాయని అన్నారు. పలు రకాల క్యాన్సర్‌లు, శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. భారత దేశంలో ఏటా 13.5 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఇవి పొగాకు సంబంధించిన ఉత్పత్తులు సిగరెట్లు, చుట్టలు, బీడీలు, హుక్కా లాంటివి తీసుకోవటం వల్లనే సంబవించా యన్నారు. 2016- 17 లో తెలంగాణలో గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే వారు నిర్వహించిన సర్వే ద్వారా 19.3 శాతం వయోజనులు పొగ తాగే వారి నుండి వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మంకిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా చుట్ట బీడీ సిగరెట్ తాగితే వారు శిక్షార్హులన్నారు. అలాగే గుట్కా లాంటివి నిషేధమని, పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని, అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.



వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

టీఎస్ జెన్కో సిఎండి ప్రభాకర్ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని టీఎస్ జెన్కో అండ్ ట్రాన్స్కో సీఎం డి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎండి క్వార్టర్స్ వద్ద రూ. కోటి నిధులతో నిర్మించిన విద్యుత్ శాఖ జిల్లా కార్యాలయాన్ని టిఎస్ జెన్కో %డ% ట్రాన్స్కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దేవులపల్లి ప్రభాకర్ రావు.టీఎస్ఎన్ పిడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్ రావ్, ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాల తో కలిసి ట్రాన్స్కో ఎస్సీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో చైర్మన్ దేవులపల్లి ప్రభాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు రాత్రి మూడు గంటలు, పొద్దున మూడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చేవారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. చాలీచాలని కరెంటుతో రైతులు ఇల్లు వదిలిపెట్టి వ్యవసాయ బావుల వద్ద పండుకొని పంటలకు నీరు అందించేవారని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

హైదరాబాద్ లో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ములుగు నియోజకవర్గంలోని మార్పుల గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని లేఖ అందించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతోందన్నారు. లోవోల్టేజి సమస్య కారణంగా బోర్లు తరచూ కాలిపోతున్నాయని, సబ్ స్టేషన్‌లు తగినవిధంగా లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అవసరమున్న చోట విద్యుత్ సబ్ స్టేషన్‌లు మంజూరు చేసి నిధులు ఇవ్వాలని సీతక్క కోరారు.

నేడు పస్రా జీపీలో గ్రామసభ

నవతెలంగాణ-గోవిందరావుపేట



నేడు పస్రా పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామంలో విస్తత ప్రచారం నిర్వహించారు. రాంపూర్ పంచాయతీ ఏర్పాటు నేపథ్యంలో నిర్వహిస్తున్న ఈ గ్రామ సభ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. పస్రా, నాగారం, రాంపూర్ ప్రజలు తమ ఆధారాలను చూపిస్తూ వాదనలను ఈ గ్రామ సభలో వినిపించనున్నారు. సభను వీక్షించేందుకు ప్రజలు అందరూ సకాలంలో కార్యాలయానికి చేరుకోవాలని పంచాయతీ సిబ్బంది సూచించారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ తహసిల్దార్ అల్లం రాజకుమార్ ఎస్ ఐ కరుణాకర్ రావు ఎంపీఓ షాజిదా బేగములు హాజరవుతున్నట్లు తెలిపారు.



క్రీడాకారుడు అంజికి రజత పతకం

నవతెలంగాణ - ములుగు

సీఎం కప్ క్రీడల్లో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం చెందిన క్రీడాకారులు అంజి లాంగ్ జంప్ లో మూడో స్థానంలో నిలిచి రజత పథకం సాధించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం కప్ టోర్నమెంట్ కొరకు ములుగు జిల్లా నుండి వివిధ క్రీడలలో స్టేట్ టోర్నమెంట్స్ పాల్గొనుటకు,క్రీడాకారులను పంపించారు. ఈ స్టేట్ టోర్నమెంట్స్ లో గచ్చిబౌలిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో లాంగ్ జంప్ రజిత పథకం సాధించిన అంజినీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ గచ్చిబౌలి స్టేడియం లో మెడల్ ప్రధానం చేసి సన్మానించినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి,జిల్లా ఒలంపిక్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, జిల్లా యువజన, క్రీడ అధికారి పివిఆర్ చారి, ఆదినారాయణ, రాజకుమార్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

అంబటిపల్లిలో డ్రై డే కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి గ్రామములో మంగళవారం డ్రై డే కార్య క్రమం చేపట్టారు. గ్రామంలోని ఇండ్లలో ఉన్న కుండలు,డ్రమ్ములు,గోళాలలో నీటిని పరిశీలించి అందులో ఉన్న లార్వాను పారబోయించారు. మలేరియా,డెంగ్యూ, జ్వరం లాంటివి రావడానికి పారిశుధ్యం లోపించడమే కారణమన్నారు. హెచ్‌యస్ యండి మాశూక్ అలీ, హెచ్‌ఎ కె.సత్య నారాయణ, ఎఎన్ఎంలు సుజాత, లావణ్య పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు ఐదుగురు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం ఎస్సీ కాలనీ మండల పరిషత్తు స్కూల్ ఏడుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు పరీక్ష రాయగా ఐదుగురు ఎంపికైనట్లుప్రధానోపాధ్యాయులు రత్న లచ్చిరెడ్డి మంగళవారం తెలిపారు దుర్గం రాజావిశ్వ సాయి కాటారం గిరిజన గురుకుల పాఠశాలకు, ఎనగందుల మధుకర్ కాటారం గురుకుల పాఠశాలకు, జక్కు స్నేహిత కాటారం బాలికల గురుకుల పాఠశాలకు, జిల్లెల్ల విశ్వ రంజిత కాటారం గురుకుల పాఠశాలకు, అల్లూరి వంశీ వరంగల్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలుకుఎంపికైనట్లు ఆయన తెలిపారు ఒకే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులుఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రత్నా లచ్చిరెడ్డి, సర్పంచి నాగుల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి మడక మమత ప్రతాప్ రెడ్డి అభినందించారు.

గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉంచాలి : సర్పంచ్

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో స్వచ్ఛ గ్రామమే లక్ష్యంగా అపరిశుభ్రతపై చేపట్టిన కార్యక్రమం మంగళవారం 21వ రోజుకు చేరింది. తస్సార్ కాలనీ మూల నుండి రైతు మిత్ర ఇంటి వరకు రోడ్లు,డ్రైనేజీ శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతను ఛాలెంజ్ గా స్వీకరించి, పౌరులుగా గర్వపడాలని సర్పంచ్ అన్నారు. దోమలు లేని గ్రామంగా మహాదేవపూర్‌ను చూడాలన్నదే తమ కల అన్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. పనికిరాని పాత వస్తువులు, వ్యర్థాలు గ్రామ పంచాయతీ వాహనాలల్లోనే వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా చకినారపు తారచందు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చకినారపు తార చందును బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మదూకర్, జయశంకర్ భూపాలపల్లి జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్ ఆదేశాల మేరకు నియమించారని మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా యాషాడం మల్లయ్య

నవతెలంగాణ -తాడ్వాయి



కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షునిగా కాల్వపల్లి గ్రామానికి చెందిన యాషాడ మల్లయ్య ను నియమిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బీసీ సెల్ మండల అధ్యక్షులు మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం ఎనలేని చేస్తానని ఉన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా పోరాడుతానని అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారుల దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కషి చేస్తానన్నారు. మండల బీసీ సెల్ అధ్యక్షునిగా ఎన్నికైన సహకరించిన తాడ్వాయి మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షునిగా మంకిడి ప్రశాంత్

నవతెలంగాణ -తాడ్వాయి



కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ మండల అధ్యక్షునిగా మండలంలోని బంధాల గ్రామపంచాయతీలోని నర్సాపూర్(పియల్) గ్రామానికి చెందిన మంకిడి ప్రశాంత్ ను నియమిస్తూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం ఎనలేని సేవ చేస్తానని ఉన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధి కారంలో వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా పోరాడుతానని అన్నారు. నిరం తరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై అధికారుల దష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కృషి చేస్తానన్నారు. మండల ఎస్టి సెల్ అధ్యక్షునిగా ఎన్నికకు సహ కరించిన మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఐకేపీ సెంటర్‌ను కాంగ్రెస్ పరిశీలన

నవతెలంగాణ-మహాదేవపూర్

స్థానిక ఐకెపి సెంటర్‌ను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. రైతుల ఇబ్బందులు తెలుసుకుని స్థానిక తహశీల్దార్ మాధవికి, స్పెషల్ ఆఫీస్ రఘువరన్‌కు వినతిపత్రం అందజేవారు. బ్లాక్ అధ్యక్షులు కోట రాజబాబు, జడ్పీటీసీ గూడల అరుణ-శ్రీనివాస్ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,సర్పంచ్ కోట సమ్మయ్య ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు లేతకరిరాజబాబు,యువనాయకులు మేసినేని రవిచందర్,కడర్ల నాగరాజు,శివరాజు,రమణ,సంతోష్ శంకర్ ఉన్నారు

ఎంపీ బ్రిజ్‌భూషణ్‌ను సస్పెండ్ చేయాలని ఎస్‌ఎఫ్ఐ ధర్నా





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ్ ను వెంటనే అరెస్టు చేయాలని, దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మీశ్రీన్ సుల్తానా, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ, భారతదేశానికి ఎన్నో స్వర్ణ పథకాలు తెచ్చిపెట్టిన మహిళా రేజ్లర్స్ పైన లైంగిక దాడులు జరిగాయని వారు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల దాదాపు 45 రోజుల నుండి నిరసన కార్యక్రమాలు తెలియజేస్తూ వాళ్లఆటను పక్కకు పెట్టి వారు న్యాయం కోసం పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉన్నతమైన ఎంపీ పదవిలో ఉన్నటువంటి వ్యక్తి మహిళలకు ఏ విధమైనటువంటి రక్షణ కలిగించకుండా వారిపై లైంగిక దాడులకు పాల్పడడం చాలా దుర్మార్గమని తెలియజేశారు.

ఈ సంఘటన జరిగి 45 రోజులు అవుతున్న ఇప్పటివరకు అక్కడి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు క్రీడాకారులు నిరసనలు తెలియజేసేటప్పుటికి బిజెపి ప్రభుత్వం గానీ బీజేపీకి సంబంధించిన ఏ ఒక్క మంత్రి గాని ఈ విషయం గురించి ఎక్కడ మాట్లాడటం లేదు అన్నారు దేశానికి ఎన్నో స్వర్ణ పథకాలు తెచ్చిన మహిళ క్రీడాకారులకు బిజెపి ప్రభుత్వం వారికి ఇచ్చే గౌరవం ఇదేనా అని అన్నారు వెంటనే బిజెపి ఎంపీగా ఉన్నటువంటి బ్రిజ్ భూషన్ న్ని ఎంపి పదవి నుండి తప్పించి, వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేదంటే దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఆందోళనలు ఉధతం చేస్తామని సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్ నవీన్ సాయికుమార్ గణేష్ సాయి దిలీప్ సందీప్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : దేశానికి జాతీయ గౌరవ స్థానాన్ని గౌరవ ప్రతిష్టతను తీసుకువచ్చే రెజ్లర్లపైన లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను తక్షణమే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత మహిళ రెజ్లర్లు తమ పై బిజెపి ఎంపీ లైంగిక వేధింపులు పాల్పడుతున్నాడని ఆరోపిస్త్రీ ఢిల్లీలో పోరాడుతున్న నేపథ్యంలో వారికి మద్దతుగా బిజెపి ఎంపి శరణ్ సింగ్ ను శిక్షించాలని డిమాండ్ చేస్తూ రంగసాయిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహిళా రెజ్లర్లు గత 37 రోజులుగా తమకు న్యాయం చేయాలని ఆందోళన చేపడుతుంటే ఈ ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరత్తనట్లుగా వ్యవహరిస్తున్నది ఒకపక్క ఢిల్లీ నడివీధుల్లో అమ్మాయిలు లైంగిక వేధింపుల నుండి తమను కాపాడమంటూ ఆందోళన చేస్తుంటే మరో ప్రక్క మనదేశ ప్రధాని పార్లమెంటు కొత్త ప్రారంభోత్సవ వేడుకల్లో మునిగిపోయారనీ రెజ్లర్లకు మద్దతుగా వచ్చిన వేలాదిమంది మహిళలు కలిసి రెజ్లర్లకు న్యాయం చేయమంటూ పార్లమెంటు భవనం వైపు ప్రదర్శన గా బయలుదేరితే పోలీసులు వారిని ఈడ్చుకుంటూ వెళ్లి వారిని బస్సుల్లో ఎక్కించి వివిధ స్టేషనులకు తరలించడం కేంద్ర ప్రభుత్వ దాష్టికతకును ప్రజలకు తెలిసేలా చేసిందని అన్నారు. ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వం అండతో రెజ్లర్లతో అమానుషంగా ప్రవర్తించారనీ అమ్మాయిలు అని చూడకుండా నానా దుర్భాషలాడాతు రెజ్లర్ల శిబిరాన్ని కూడా నామరూపాలు లేకుండా చేశారనీ,అయిన న్యాయం కోసం మహిళ రెజ్లర్లు ఏ మాత్రం కృంగిపోకుండా తమకు న్యాయం జరిగేవరకు అక్కడ నుండి కదలమని ధృఢసంకల్పంతో ఆందోళన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నది మోడీ ప్రభుత్వం భేటీ బచావో బేటి పడావో అని ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను రక్షించుకుందాం అని చెప్పినటువంటి మోడీ ప్రభుత్వం ఇప్పుడు బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్‌శరన్‌సింగ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అమానుషం అని అన్నారు. మహిళా మల్లాయోధులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ శరన్సింగ్ పై చర్యలు తీసుకోవాలని అతని యొక్క పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని , దేశం కోసం పథకాలు సాధించిన తమను రోడ్లపై ఈడ్చుకుంటూ వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేసినా కూడా పట్టించుకోవడం లేదు దేశానికి పథకాలు తేవడం వారు చేసిన నేరమా అని ప్రశ్నిస్తు అదే నిజమైతే మమ్మల్ని ఉరి తీయండి అంటూ నినాదాలు చేసిన ఏమాత్రం పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం అదే పార్లమెంటు ప్రారంభోత్సవంలో పార్లమెంటులో బ్రిడ్జిభూషణ్ శరన్సింగ్ కూర్చు పెట్టడం సిగ్గుచేటు చర్య అని అన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు మహిళల పైన ఎంత వివక్ష చూపుతున్నది లైంగిక వేధింపులకు పాల్పడినటువంటి బ్రిడ్జ్ భూషణ్ శరన్సింగ్ ను తక్షణమే అరెస్టు చేసి అతని పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని లేనియెడల న్యాయవాదులు మేధావులు మహిళలు అందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవీన్, కార్తీక్, మణి, సాయి, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల విరుద్ధమైన పాఠశాలలను మూసివేయాలి

జీవో 59 ప్రకారమే ఫీజులు వసూలు చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట

నిబంధనలకు విరుద్ధమైన ప్రయివేటు పాఠశాలలను వెంటనే మూసివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి శివరాత్రి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యార ప్రశాంత్ మాట్లాడారు. వరంగల్ జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా డీజీ, టెక్నో, ఐఐటీ పేరుతో పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద వేలాదిగా ఫీజులు వసూళ్లు చేస్తూ మోసగిస్తున్నారన్నారు. జివో 59 ప్రకారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ నిర్ణయం మేరకు మాత్రమే ఫీజులను వసూళ్లు చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా యాజమాన్యాలు వ్యవహరిస్తూ దోపిడి చేస్తున్నాయని విమర్శించారు. బుక్స్, యూనిఫారమ్, అడ్మిషన్‌ల పేరుతో అదనపు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. అనేక పాఠశాలలో మౌళిక సౌకర్యాలు లేకుండా పోయాయన్నారు. వెంటనే విద్యాధికారులు పాఠశాలలను పర్యవేక్షించి తగు చర్యలు చేపట్టాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన యాజమాన్యాలపై చర్యలు తీసుకొంటూ పాఠశాలలను మూసివేయాలన్నారు. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, నాయకులు పొన్నాల తరుణ్, మంజలి, విజయ్‌కాంత్, విష్ణువర్ధన్, వంశీ, నాగరాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'లోడి స్వచ్ఛంద సంస్థ' సేవలు అభినందనీయం



నవతెలంగాణ-కాజీపేట

మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో లోడి స్వచ్ఛంద సంస్థ దినదినాభివద్ధి చెందుతూ పేద ప్రజలకు సేవలు అందిస్తుంది. చిన్న,పెద్ద, కులమత తేడాలు లేకుండా ప్రతి ఒక్కరిని హక్కున చేర్చుకొని సేవ దక్పథంతో ముందుకు వెళతుంది. గత 57 సంవత్సరాలుగా లోడీ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు పథకాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా అభినందనీయంగా నిలుస్తున్నాయి. 1966 లో ఖమ్మం జిల్లాలో లోడి స్వచ్ఛంద సంస్థ ప్రారంభించబడి నాటి నుండి నేటి వరకు సేవలు కొనసాగిస్తుంది.

ప్రస్తుతం తెలంగాణలో 11 జిల్లాల్లో సంస్థ సేవలు కొనసాగుతున్నాయి. 3800 మంది సభ్యులకు సేవలు అందుతున్నాయి. రైతులు, మహిళలు, పిల్లలకు ఏదోఒక రూపంలో సంస్థ సేవలు చేయడం జరుగుతుంది.

చెరువు పూడిక పనులు..

సంస్థ స్థాపించిన నాటి నుండి వ్యవసాయం అభివద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ చెరువులలో వర్షపు నీటిని నిలుపుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభించక ముందే దాదాపు 165 గ్రామాలలో చెరువు పూడిక పనులను ప్రారంభించింది. చెరువులలో తీసిన మట్టిని పొలాలలో వేస్తూ నీటిని నిలువ చేస్తూ వ్యవసాయానికి సరిపడే నీటిని అందించిన పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి అమలు చేసింది. లోడీ స్వచ్ఛంద సంస్థ ప్రారంభించిన చెరువు పూడిక పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్నిఅమలు చేయడంతో నేడు ప్రతి వ్యవసాయానికి సరిపడే నీటిని ప్రతి గ్రామంలోని చెరువులలో పుష్కలంగా ఉంటున్నాయి.

రైతులకు విత్తనాల పంపిణీ..

పంటలు పండించడానికి రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తూ లోడి స్వచ్ఛంద సంస్థ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 100 గ్రామాలకు పైగా రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తుంది. సేంద్రీయ పద్ధతిలో విత్తనాలను తయారుచేసి రైతులకు అందించడం గొప్పవిశేషం. సంస్థ అందించిన విత్తనాలతో రైతులు పంటలు పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు..

హెచ్ఐవీ పాజిటివ్ కుటుంబాల పిల్లలకు పౌష్టికాహార పంపిణీ

హెచ్ఐవిబారిన పడినకుటుంబాల పిల్లలు వివక్షతకుగురికాకుండా వారు అందరిలా మనుషులు అనే మానవతా దక్పథంతో లోడి సంస్థ ఆలోచించి, బాధిత కుటుంబాల పిల్లలను హక్కున చేర్చుకొని అలాంటి వారిని గుర్తించి మేమున్నామంటూ ప్రతి సంవత్సరం బాధిత కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం బట్టలు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలుస్తున్నారు. టీబి బాధిత పిల్లలకు పౌష్టికాహారం ఆర్థికసహాయాన్ని అందిస్తు న్నారు. ప్రతిసంవత్సరం వారికి పండగ వాతావరణాన్ని చూపించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ వారి హక్కును చేర్చుకొని ప్రేమానురాగాలు చూపిస్తున్నారు. వారిపై వివక్షత చూపించొద్దంటూ ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నారు.

కరోనా సమయంలో సేవలు..

ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా మహమ్మారి లాక్ డౌన్ సమయంలో లోడీ స్వచ్ఛంద సంస్థ అందించిన సేవలు అభినందనీయం. కరోనా కష్టకాలంలో పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని లోడీ సంస్థ ముందుకు వచ్చి దాదాపు 15వేల మందికి నెలకు సరిపడే నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేసింది. కరోనా వ్యాప్తి చెందకుండా మాస్కులు, శానిటైజర్లు పేద ప్రజల వద్దకు వెళ్లి అందించారు. దాతల సహకారంతో అనేక రకాల సేవలు అందిస్తూ కరోనా సమయంలో పేదలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రజలకు అండగా నిలిచింది లోడి సంస్థ.

పేద విద్యార్థులకు అండగా లోడి సంస్థ

పేద పిల్లలు చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం వేలాదిమంది పేద విద్యార్థులకు మోడీ సంస్థ అండగా నిలుస్తుంది. విద్యార్థుల చదువుకు పాఠ్యపుస్తకాలతో పాటుగా ఉన్నత విద్య చదువుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ఆసరాగా నిలుస్తుంది. ప్రతి విద్యార్థి చదివితే సమాజం బాగుపడుతుంది అనే లక్ష్యంతో పేద విద్యార్థులను గుర్తించి సంస్థ సేవలను కొనసాగిస్తుంది. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సంస్థ ముందుకు వెళుతుంది. అంతేకాకుండా చెక్‌డ్యాముల నిర్మాణాలు చేపట్టి జగిత్యాల, జనగామ లాంటి జిల్లాలతో పాటుగా 45 గ్రామాలకు నీటినందిస్తుంది. చిరుధాన్యాలు పంపిణీ చేస్తున్నారు. 60 గ్రామాలలో కోళ్లు పంపిణీ చేసి కోళ్ల పెంపకాన్ని అభివద్ధి చేస్తూఆర్థికంగా ముందుకు వెళ్లేలా అనేక కుటుంబాలకు అండగా నిలుస్తుంది. దివ్యాంగులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. ఫాతిమా మహిళా సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నారు. రైతులు మహిళలు పిల్లలు లోడి స్వచ్ఛంద సంస్థ సేవలు అందుకుంటూ అన్ని విధాల ముందుకు వెళ్తున్నారు. లోడీ స్వచ్ఛంద సంస్థఅందిస్తున్న సేవలు కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

పేద ప్రజలకు సేవ చేయడమే సంస్థ లక్ష్యం



పేద ప్రజలకు, రైతులకు అనారోగ్యాల బారినపడినకుటుంబాలకు, పేద విద్యార్థుల కు సేవలందించడమే లక్ష్యంగా సంస్థ గత 57ఏళ్లుగా సేవలందిస్తుందని లోడి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. 2015 నుండి నేటి వరకు 8 ఏళ్లుగా సంస్థ డైరెక్టర్ గా తాను విధులు నిర్వహించానని, ఎనిమిదేళ్ల కాలంలో సంస్థ పక్షాన ప్రజలకు సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం నూతన కార్యక్రమాలు చేపడుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామని, సంస్థ చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలుగా మారి అమలవడం గర్వంగా ఉంది, సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతులకు విత్తనాలు పంపిణీ చేసి, వ్యవసాయానికి సరిపడా నీటిని అందించడానికి చెరువు పూడిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.

అనారోగ్యాల బారిన పడిన కుటుంబాల పిల్లలపై వివక్షత చూపకుండా వారిని సంస్థ పక్షాన హక్కును చేర్చుకొని వారికి అండగా నిలుస్తున్నాం. కరోనా సమయంలో తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేపట్టి పేద ప్రజలకు నిత్యవసర సరుకులు, దుస్తులు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది, కరోనా మహమ్మారి వ్యాప్తి చెందకుండా మాస్కులు తయారు చేయించి శానిటైజర్లు పంపిణీ చేశాం. 8 ఏళ్ల పాటు సంస్థ డైరెక్టర్‌గా సేవలందించడం తమకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు రావాలని కోరారు.